ప్రభాత సూర్య PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 శుక్రవారం 4 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 58
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభం

ప్రముఖ అభరణాల రిటైల్ చెయిన్ మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ మహేశ్వరంలోని ఐపి జనరల్ పార్క్‌లో తమ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. దీనిని గురువారం ముఖ్య అతిథి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంభిం చనున్నారు. అదే విధంగా మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎంపి అహ్మద్ హాజరు కానున్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఈ యూనిట్‌ను దాదాపు 3.7 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసింది. దాదాపు 750 కోట్ల పెట్టుబడుల వ్యయం చేస్తోన్నట్లు ఇది వరకు ఆ సంస్థ పేర్కొంది.


విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news


# పెట్టుబడులను ఆకర్షించడంలో
# తెలంగాణ ముందంజ



- పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ
- ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నాం
- మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నాం
- జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ
- పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సూర్య న్యూస్ హైదరాబాద్**

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చ లేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి - మిగతా3లో



## నేడు కాంగ్రెస్ 'సామాజిక న్యాయ సమరభేరి'

- హాజరు కానున్న ఖర్గే, రేవంత్, మీనాక్షి, కేసీ వేణుగోపాల్, ఇతర ముఖ్యనేతలు
- పార్టీ బలోపేతం, సామాజిక న్యాయంపై దిశానిర్దేశం చేయనున్న ఏఐసీసీ అధ్యక్షుడు
- ఎల్బీ స్టేడియంలో భారీ ఏర్పాట్లు

**సూర్య న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న 'సామాజిక న్యాయ సమరభేరి' సభకు భారీ ఏర్పాట్లు చేశారు. గ్రామ, మండల కాంగ్రెస్ అధ్యక్షులతో ఏర్పాటు చేసిన ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అధ్యక్షత వహించనుండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, పీసీసీ కార్యవర్గం, జిల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ - మిగతా2లో

## బలమైన భారత్‌తో స్థిరమైన ప్రపంచం



- ఘనా పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం
- గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకకు బలం ఇవ్వాలి
- ప్రపంచ పాలనా విధానంలో సంస్కరణలు రావాల్సిందేన్న ప్రధాని



## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తాం

- ఏడాదిన్నరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం బీజేపీ అని ప్రజలు భావిస్తున్నారు
- నిత్యం ప్రజల మధ్యనే ఉంటా.. ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతా
- రేపు లేదా 10న బాధ్యతలు స్వీకరిస్తా
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

# హైకోర్టుకు కొత్తగా
# నలుగురు జడ్జిలు!

- సుద్దాల చలపతిరావు, గౌస్ మీరా మొహియుద్దీన్, వాకిటి రామకృష్ణారెడ్డి, గాడి ప్రవీణ్‌కుమార్
- ఇప్పటివరకు న్యాయవాదులుగా హైకోర్టులో సేవలు
- కేంద్రానికి పేర్లు సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం
- ఏపీ సహా మరో 4 రాష్ట్రాలకూ కొత్త న్యాయమూర్తులు



**సూర్య న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నలుగురు న్యాయమూర్తులు నియామకం కానున్నారు. హైకోర్టు న్యాయవాదులు గౌస్ మీరా మొహియుద్దీన్, సుద్దాల చలపతి రావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గాడి ప్రవీణ్‌కుమార్‌లను హైకోర్టు జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. అలాగే ఏపీ సహా మరో నాలుగు రాష్ట్రాల హైకోర్టులకూ న్యాయ మూర్తుల నియామకానికి సిఫారసు చేసింది. రాష్ట్రపతి ఆమోదం లభించిన తర్వాత వీరు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం - మిగతా2లో



## కేసీఆర్‌కు అస్వస్థత

- వారం నుంచి తీవ్ర జ్వరం, జలుబు, దగ్గు, తలనొప్పితో ఇబ్బంది
- యశోద ఆస్పత్రిలో చికిత్స కేసీఆర్
- త్వరగా కోలుకోవాలని సీఎం రేవంత్, బండి సంజయ్ ఆకాంక్ష

## బనకచర్లపై సీఎం సవాల్‌కు
## హరీశ్ సిద్ధమా?

- బీసీ రిజర్వేషన్లపై ఖర్గేకు కవిత లేఖ రాయడం విడ్డూరం
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్
- నేటి 'సామాజిక సమరభేరి' సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు



# బలమైన భారత్‌తో స్థిరమైన ప్రపంచం

ఆక్రా



భారతదేశం బలంగా ఉంటే ప్రపంచం మరింత స్థిరంగా, సౌభాగ్యవంతంగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచ పరిణామాలు వేగంగా మారిపోతున్న నేపథ్యంలో ప్రపంచ పాలనా విధానంలో విశ్వసనీయమైన, ప్రభావవంతమైన సంస్కరణలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టంచేశారు. ఘనా పార్లమెంట్‌లో గురువారం ప్రధాని మోదీ ప్రసంగించారు. దక్షిణార్ధ గోళ దేశాల (గ్లోబల్ సౌత్) గొంతుకకు బలం, విలువ ఇవ్వకపోతే ప్రపంచ అభివృద్ధి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ప్రస్తుత ప్రపంచ అనిశ్చిత పరిస్థితుల్లో స్థిరమైన భారత ప్రజాస్వామ్యం ఒక ఆశారేఖగా వెలిగిపోతోందని హర్షం వ్యక్తంచేశారు. ఇండియా సాధిస్తున్న వేగవంతమైన అభివృద్ధి ప్రపంచ ప్రగతికి ఉత్ప్రేరకంగా మారిందన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ప్రపంచానికి ఒక బలమైన మూలస్తంభంగా నిలుస్తోందన్నారు. భారత్ మరింత బలోపేతమైతే ప్రపంచ స్థిరత్వానికి, సౌభాగ్యానికి తిరుగు ఉండదని స్పష్టంచేశారు. ప్రధాని మోదీ ఇంకా ఏం చెప్పారంటే...

**నినాదాలకు మించిన కార్యాచరణ**

"అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఇండియా అగ్రస్థానంలో ఉంది. స్థిరమైన పాలన, రాజకీయ వ్యవస్థ అనే పునాదిపై ఇండియా త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం తథ్యం. గ్లోబల్ సౌత్‌లో మా వాటా 16 శాతంగా ఉంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ మా దేశంలోనే ఉంది. ఇండియా ఇన్నోవేషన్, టెక్నాలజీ హబ్‌గా మారింది. పెట్టుబడులకు అంతర్జాతీయ కంపెనీలు ముందుకొస్తున్నాయి. మరోవైపు ప్రపంచానికి కొత్తకొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. వాతావరణ మార్పులు, మహమ్మారులు, ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ వంటివి సమస్యగా మారాయి. గత శతాబ్దంలో ఏర్పాటైన అంతర్జాతీయ సంస్థలు వీటిని పరిష్కరించలేకపోతున్నాయి. అందుకే గ్లోబల్ గవర్నెన్స్‌లో విశ్వసనీయమైన, ప్రభావంతమైన సంస్కరణలు కచ్చితంగా రావాలి. ప్రపంచం బాగు కోసం గ్లోబల్ సౌత్‌కు మరింత బలం చేకూరాలి. నినాదాలకు మించిన కార్యాచరణ కావాలి. జీ20 కూటమికి మేము సారథ్యం వహించినప్పుడు 'ఒకే భూగోళం, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు' అనే విజన్‌తో పనిచేశాం. మా హయాంలోనే ఆఫ్రికన్ యూనియన్ జీ20లో శాశ్వత సభ్యదేశంగా మారింది.

**ఆఫ్రికా అభివృద్ధి ఎజెండాకు మద్దతు**

ఆఫ్రికా అభివృద్ధి ప్రయాణంలో పాలుపంచుకొనేందుకు ఇండియా కట్టుబడి ఉంది. ఆఫ్రికా ప్రజల అభ్యున్నతి కోసం ఆఫ్రికా అభివృద్ధి ఎజెండా%–%2063కు మద్దతిస్తున్నాం. ఆఫ్రికా లక్ష్యాలు మాకు ప్రాధాన్యతలు. కలిసి పనిచేస్తూ సమానంగా ఎదగాలన్నదే మా విధానం. ఆఫ్రికాతో మా అభివృద్ధి భాగస్వామ్యం కొనసాగుతుంది. స్థానికంగా నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగాల సృష్టికి కృషి చేస్తాం. ఆఫ్రికాలో కేవలం పెట్టుబడులు పెట్టడమే కాదు, స్థానిక ప్రజల సాధికారతే మా ధ్యేయం. స్ఫూర్తిదాయకమైన చరిత్ర కలిగిన ఘనాలో పర్యటిస్తుండడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిది భారత్. మాకు ప్రజాస్వామ్యం అంటే కేవలం ఒక వ్యవస్థ కాదు.. మా ప్రాథమిక విలువల్లో అదొక అంతర్భాగం. ఇండియాలో ప్రజాస్వామ్యానికి వేలాది సంవత్సరాల చరిత్ర ఉంది. నిజమైన ప్రజాస్వామ్యం చర్చ, సంవాదాన్ని ప్రోత్సహిస్తుంది. అది ప్రజలను ఐక్యం చేస్తుంది. గౌరవం, మానవ హక్కులకు అండగా నిలుస్తుంది. ఏ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకైనా పారదర్శక, స్వేచ్ఛాయుత ఎన్నికలు ఆత్మలాంటివి. ఇండియాలో ఎన్నికల సంఘం పనితీరును దగ్గరగా గమనించడం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుంది" అని ప్రధానమంత్రి స్పష్టంచేశారు. ఘనా పార్లమెంట్‌లో ఘనా%–%ఇండియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ సొసైటీని స్థాపించడాన్ని ఆయన స్వాగతించారు. ఇండియాలో 2,500 రాజకీయ పార్టీలున్నాయని మోదీ చెప్పగా ఘనా పార్లమెంట్ సభ్యులు ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

**భారత్–ఘనా మధ్య 'సమగ్ర భాగస్వామ్యం'**

భారత్–ఘనా దేశాలు తమ పరస్పర సంబంధాలను 'సమగ్ర భాగస్వామ్యం' స్థాయికి పెంచుకున్నాయి. ఘనా అభివృద్ధి ప్రయాణానికి భారత్ తోడుగా నిలుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆయన గురువారం ఘనా అధ్యక్షుడు జాన్ ద్రమానీ మహామాతో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం మోదీ ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్–ఘనా మధ్య పరస్పర వాణిజ్యాన్ని రాబోయే ఐదేళ్లలో రెండింతలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం మోదీ బుధవారం రాత్రి ఘనా చేరుకున్నారు. తొలుత ఘనా అధ్యక్షుడితో కలిసి ప్రతినిధుల స్థాయి చర్చల్లో పాల్గొన్నారు. గురువారం ఇరువురు నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య నాలుగు కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. సంస్కృతి, సంప్రదాయ వైద్యంతోపాటు వేర్వేరు రంగాల్లో సహకారం కోసం ఈ ఒప్పందాలు కుదిరాయి. ఘనాకు భారత్ కేవలం భాగస్వామి మాత్రమే కాదని, ఘనా దేశ నిర్మాణంలో అండగా నిలుస్తోందని మోదీ ఉద్ఘాటించారు.

**మోదీకి ఘనా జాతీయ గౌరవ పురస్కారం**

ప్రధాని నరేంద్ర మోదీకి ఘనా జాతీయ గౌరవ పురస్కారం 'ద ఆఫీసర్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ద స్టార్ ఆఫ్ ఘనా' లభించింది. ఘనా అధ్యక్షుడు జాన్ ద్రమానీ మహామా ఆయనకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. ప్రశంసనీయమైన రాజనీతిజ్ఞత ప్రదర్శించడంతోపాటు ప్రపంచ స్థాయి నేతగా ప్రభావం చూపుతున్నందుకు గాను మోదీని ఘనా ప్రభుత్వం ఈ పురస్కారంతో సత్కరించింది. ఇది తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఇది ఎంతో గర్వకారణమని చెప్పారు. 140 కోట్ల మంది భారతీయుల తరఫున ఘనా జాతీయ గౌరవ పురస్కారాన్ని వినమ్రంగా స్వీకరిస్తున్నట్లు వ్యాఖ్యానించారు.

**ముగిసిన ఘనా పర్యటన**

భారత ప్రధానమంత్రి ఘనాలో రెండు రోజుల పర్యటన ముగించుకొని గురువారం ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశానికి పయనమయ్యారు. శుక్రవారం ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మోదీ ప్రసంగించే అవకాశం ఉంది.

# నేడు కాంగ్రెస్ 'సామాజిక న్యాయ సమరభేరి'

-మొదటిపేజీ తరువాయి



అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు నిర్వహిస్తున్న ఈ సభను రాష్ట్ర కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 500 మందిని సమీకరించాలని దిశా నిర్దేశం చేశారు. సభ ఏర్పాట్లను మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ తరహా సభను మొదటిసారిగా తెలంగాణలోనే ఏర్పాటు చేస్తున్నందున.. ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా విజయవంతం చేయాలని నేతలు భావిస్తున్నారు. కాగా గ్రామ, మండల పార్టీ అధ్యక్షులతో కలిపి దాదాపు 40 వేల మంది వరకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేశారు. వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా స్టేడియం లోపల భారీ టెంట్లు వేశారు. దాదాపు 220 మంది కూర్చునేలా పెద్ద వేదిక సిద్ధం చేశారు. స్టేడియం లోపల నలుదిక్కులా నాలుగు భారీ ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. గ్రామాల నుంచి వచ్చిన వారికి గాంధీభవన్‌లో భోజన ఏర్పాట్లు చేశారు. జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల బాధ్యులు సమన్వయంతో పని చేసి జనసమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని పీసీసీ కోరింది. ఈ సభలో సామాజిక న్యాయం అంశంపై ఖర్గే ప్రసంగించనున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు.

**విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశాలు..**

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ), పీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయి. వీటికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే హాజరుకానున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు పాల్గొంటారు. చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం తదితర అంశాలపై చర్చిస్తారు.

**విమానాశ్రయంలో ఖర్గేకు ఘనస్వాగతం**

దిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు గురువారం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మహేశ్‌కుమార్‌గౌడ్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సీ లాంజ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఖర్గే పాల్గొన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం ఏర్పాట్లపై ఆరా తీశారు. సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, పి.విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఖర్గే భారీ కాన్వాయ్‌తో నగరానికి చేరుకున్నారు.

## బనకచర్లపై సీఎం సవాల్‌కు హరీశ్ సిద్ధమా?




హైదరాబాద్

బనకచర్ల ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు సిద్ధమా అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు భారాస ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ తలపెట్టిన సామాజిక న్యాయ సమరభేరి సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ తదితరులతో కలిసి ఆయన గురువారం గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "బనకచర్లపై భారాస నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. గతంలో కేసీఆర్... చంద్రబాబు, జగన్‌లతో చెట్టాపట్టాలేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలం చేస్తామని చెప్పలేదా? మన రాష్ట్ర వాటా విషయంలో రాజీపడి, తెలంగాణ నీటి హక్కులను కాలరాసింది కేసీఆర్, హరీశ్‌రావు కాదా? ఇప్పుడు తప్పంతా కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నట్లు మాట్లాడతారా? కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒత్తిడి తెస్తేనే బనకచర్ల ఆగిందన్న విషయం మాజీ మంత్రి హరీశ్‌రావు గుర్తుంచుకోవాలి. భారాస పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కవిత బీసీల గురించి ఏం చేశారో చెప్పి ఆ తర్వాత రైల్ రోకో చేయాలి. ఖర్గేకు భారాస తరఫున లేఖ రాశారా.. లేక జాగృతి పక్షానా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించింది నాటి సీఎం కేసీఆర్. రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీని నియమించలేని స్థితిలో భాజపా ఉండటం విచారకరం. 40 వేల మందితో నిర్వహించే సామాజిక న్యాయ సమరభేరి సభలో కాంగ్రెస్ శ్రేణులకు మల్లికార్జున ఖర్గే దిశా నిర్దేశం చేస్తారు" అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్‌లో చంద్రబాబు కోవర్టులున్నారంటూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారని విలేకరులు ప్రస్తావించగా వాటిని పార్టీ సీరియస్‌గా తీసుకుంటుందని ఆయన బదులిచ్చారు. పీసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తుందన్నారు.

## హైకోర్టుకు కొత్తగా నలుగురు జడ్జిలు!

-మొదటిపేజీ తరువాయి

చేయనున్నారు. రాష్ట్ర హైకోర్టులో 42 మంది జడ్జిలు ఉండాలి. ప్రస్తుతం 26 మంది ఉన్నారు. కొత్తగా నలుగురిని నియమిస్తే ఈ సంఖ్య 30కి చేరనుంది. గౌస్ మీరా మొహియుద్దీన్: హైదరాబాద్‌లోని బాలానగర్‌కు చెందిన గౌస్ మీరా మొహియుద్దీన్ 1969లో జన్మించారు. 1993లో ఉమ్మడి ఏపీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి ఏపీ బార్ కౌన్సిల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేయడంతోపాటు ప్రత్యేక తెలంగాణ హైకోర్టు ఏర్పడిన తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా ఇప్పటివరకు కొనసాగుతున్నారు. సుద్దాల చలపతిరావు: జనగామకు చెందిన సుద్దాల చలపతిరావు 1971 జూన్ 25న జన్మించారు. ఉమ్మడి ఏపీ బార్ కౌన్సిల్‌లో 1998లో న్యాయవాదిగా నమోదు చేసుకున్న ఆయన.. న్యాయవాది వై.రామారావు చాంబర్స్‌లో జూనియర్‌గా 2004 వరకు పనిచేశారు. హైకోర్టు, రంగారెడ్డి, సిటీసివిల్ కోర్టుల్లో ప్రాక్టీస్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహా పలు సంస్థలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు. వాకిటి రామకృష్ణారెడ్డి: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగులో 1970 సెప్టెంబరు 14న జన్మించారు. బీకాం, ఎల్ఎల్‌బీ పూర్తిచేసిన ఆయన 1997లో న్యాయవాదిగా ఉమ్మడి ఏపీ బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది ఎ.అనంతారెడ్డి ఆఫీసులో జూనియర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2005 నుంచి సొంతంగా ప్రాక్టీసు ప్రారంభించారు. ఉమ్మడి ఏపీ హైకోర్టు, ఆ తర్వాత తెలంగాణ, ఏపీ హైకోర్టులు, సిటీసివిల్, రంగారెడ్డి, సికింద్రాబాద్ కోర్టుల్లో వకాలత్ చేశారు. పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ప్రాతినిధ్యం వహించిన ఆయన ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తరఫు న్యాయవాదిగా కొనసాగుతున్నారు. గాడి ప్రవీణ్‌కుమార్: నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో 1971లో జన్మించారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి లా డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ఎం పూర్తిచేశారు. ఉమ్మడి ఏపీ బార్ కౌన్సిల్‌లో 1998లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని రక్షణ, హోం, కార్మిక, ఉపాధి శాఖల తరఫున ప్రాతినిధ్యం వహించారు. ఈడీ, ఇండియా మింట్, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ వంటి అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థల తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రస్తుతం డిప్యూటీ సొలిసిటర్ జనరల్‌గా పనిచేస్తున్నారు.

**ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఒక న్యాయమూర్తి**

ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త జడ్జిల నియామకానికి సుప్రీం కొలీజియం సిఫారసు చేసింది. ఏపీ హైకోర్టుకు తుహిన్ కుమార్ నియామకానికి సిఫారసు చేసింది. అలాగే ఢిల్లీ హైకోర్టుకు ఇద్దరు న్యాయాధికారులుబీ రాజస్థాన్ హైకోర్టుకు న్యాయవాది అనురూప్ సింఘీ, ఓ జ్యుడీషియల్ అధికారినిబీ మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఐదుగురు జ్యుడీషియల్ అధికారులనుబీ పంజాబ్–హరియాణాకు పదిమంది జ్యుడీషియల్ అధికారులను సిఫారసు చేస్తూ కొలీజియం నిర్ణయం తీసుకుంది.

## కేసీఆర్‌కు అస్వస్థత

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అస్వస్థతకు గురయ్యారు. వారం రోజులుగా తీవ్ర జ్వరం, జలుబు, దగ్గు, తలనొప్పితో బాధపడుతున్న ఆయన గురువారం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో చేరారు. ఆస్పత్రి భవనం తొమ్మిదో అంతస్తుల్లోని ప్రత్యేక గదిలో ఆయనకు ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్, సీనియర్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఎంవీ రావు పర్యవేక్షణలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తొలుత కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్ నుంచి కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. అక్కడి నుంచి సతీమణి శోభ, కేటీఆర్, శైలిమ, హరీశ్, సంతోష్‌తో కలిసి ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ వైద్యులు కేసీఆర్‌కు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తంలో షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉన్నట్లు, సోడియం లెవల్స్ తగ్గినట్లు గుర్తించారు. దీనికి సంబంధించిన మందులు ఇస్తున్నారు. ఇతర వైటల్ పారామీటర్స్ సాధారణంగానే ఉన్నాయని, కేసీఆర్ బలహీనంగా ఉన్నారని, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు డాక్టర్ ఎంవీరావు గురువారం రాత్రి విడుదల చేసిన హెల్త్ బులెటిన్‌లో పేర్కొన్నారు. కాగా కేసీఆర్ త్వరగా కోలుకోవాలని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కేసీఆర్ ఆరోగ్యపరిస్థితి గురించి ఆస్పత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అత్యుత్తమ వైద్యం అందించాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆకాంక్షించారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తాం

హైదరాబాద్

బీజేపీలో ఎలాంటి నిర్ణయమైనా సమష్టిగా చర్చించిన తర్వాతే తీసుకుంటామని, దాన్నిఅమలు చేసే బాధ్యత మాత్రమే రాష్ట్ర అధ్యక్షుడిపై ఉంటుందని బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు చెప్పారు. సొంతంగా, స్వార్థపూరితంగా నిర్ణయాలు తీసుకునే ప్రసక్తే లేదన్నారు. 'పార్టీ ఎజెండా ముఖ్యం.. 2028లో రాష్ట్రంలో అధికారమే లక్ష్యం' అనే నినాదంతో ముందుకెళ్తామని చెప్పారు. ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఏడాదిన్నర కాలంలోనే పూర్తిగా విఫలమైంది. సీఎం రేవంత్‌రెడ్డి వివిధ సందర్భాల్లో మాట్లాడుతూ అప్పుల గురించి చెబుతున్నారు. ఎన్నికలకు ముందు ఈ అప్పుల సంగతి ఆయనకు తెలియదా? కనీస అవగాహన లేకుండానే హామీలు ఇచ్చారా? అమలు చేయాల్సి వచ్చేసరికి ఆర్థిక పరిస్థితి గురించి చెబుతారా? రైతు రుణమాఫీ ఇంకా పూర్తికాలేదు. రైతుబంధు అందడం లేదు. మహాలక్ష్మి, గృహలక్ష్మి అంటూ ఎన్నో హామీలు ఇచ్చి... ఇప్పుడు రాష్ట్రం దివాలా తీసిందంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నమే కనిపిస్తోంది. కాంగ్రెస్ హామీలు అమలు చేయలేని పరిస్థితిలో ఉన్నట్లు ప్రజలు గుర్తించారు. ప్రజాస్వామ్య తెలంగాణ మాటలకే పరిమితమైంది. భైంసాలో ఎంతోమంది బీజేపీ కార్యకర్తలను జైల్లో పెట్టారు. గోరక్షకులను అరెస్టులు చేశారు.



**ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు..**

పదేళ్ల పాలన చూసిన తర్వాత బీఆర్ఎస్‌ను ప్రజలు వద్దనుకున్నారు. అందుకే కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ విధానాలనే అమలు చేస్తోంది. అందుకే కేవలం ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొంది. బీఆర్ఎస్, కాంగ్రెస్.. రెండింటికీ ప్రత్యామ్నాయం బీజేపీ అనే అభిప్రాయం ఇప్పుడు ప్రజల్లో ఉంది. రెండు ప్రభుత్వాలను చూసిన తెలంగాణ ప్రజలు బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ పరిస్థితికి తగినట్లు బీజేపీ రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుంది. అధికారంలోకి వచ్చేలా కష్టపడతాం.

**ఒక్క ఎమ్మెల్యేతో మొదలుపెట్టి..**

రాష్ట్రంలో బీజేపీ క్రమంగా బలపడుతోంది. ఒకప్పుడు ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉండేవారు. ఇప్పుడు 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, 8 మంది ఎంపీలు, ఒక రాజ్యసభ సభ్యుడితో బలమైన పార్టీగా ఎదిగింది. గతంలో కేవలం మూడు, నాలుగు శాతం ఓట్లున్న ఈ పార్టీ..గత పార్లమెంటు ఎన్నికల్లో 22 శాతం ఓట్లతో సగం ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా అధికారంలోకి వస్తామనే ధీమా ఏర్పడింది.

**గెలుపు గుర్రాలకే 'స్థానిక'టిక్కెట్లు**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నాం. జీహెచ్ఎంసీలో పెద్ద సంఖ్యలో సీట్లు వచ్చాయి. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై ఉన్న వ్యతిరేకత మాకు కలిసివస్తుంది. త్వరలో వర్క్‌షాప్ నిర్వహిస్తాం. ఎవరెవరికి సీట్లు ఇవ్వాలనే దానిపై చర్చిస్తాం. సీనియర్ల సలహాలు, సూచనలు తీసుకుం టాం. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తాం. ఇతర పార్టీల నుంచి వచ్చేవాళ్లను చేర్చుకుంటాం. కొత్త నీరు వస్తేనే కదా ప్రవాహం పెరిగేది. టాలెంట్‌కు తగిన పదవులు కూడా ఇస్తాం. పాత, కొత్త నాయకులనే తేడా అస్సలు లేదు.

**నిత్యం ప్రజల మధ్యనే ఉంటా..**

రాష్ట్ర అధ్యక్షుడిగా క్షేత్రస్థాయి పర్యటనలకే తొలి ప్రాధాన్యత. పార్టీ పరంగా మాకు 38 జిల్లాలున్నాయి. కార్యాలయానికే పరిమితం కాకుండా నిత్యం ప్రజల మధ్యనే ఉంటా. సమస్యలపై ఉద్యమాలు చేపడతా. ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతా. ఇందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొదిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న బీసీ నినాదం ఉత్తమాటే. బీసీ బిల్లు ఇక్కడ రూపొందించి అక్కడ అమలు చేయడమనేది తెలివి తక్కువ చర్య. బిల్లు ఆమోదిస్తే గెజిట్ ఇవ్వాలి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ బిల్లు తయారు చేసి కేంద్రాన్ని అమలు చేయమన్నది. మా ప్రధానమంత్రి బీసీ వర్గానికి చెందిన వ్యక్తి. ప్రతి ఎన్నికల్లో రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేస్తాం. యువతకు, మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. ఇప్పటివరకు అధ్యక్షుడిగా ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇచ్చే సమయాన్ని బట్టి ఈ నెల 5 లేదా 10వ తేదీన బాధ్యతలు స్వీకరిస్తా.

# కర్ణాటకను భయపెడుతున్న హార్ట్ ఎటాక్

**బెంగళూరు :** ర్ణాటకలో గుండెపోటు మరణాలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా యువత గుండెపోటుతో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య స్పందించి, కారణాలు తెలుసుకునేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. డాక్టర్ రవీంద్రనాథ్ నేతృత్వంలోని కమిటీ పది రోజుల్లో నివేదిక ఇవ్వనుంది. కొవిడ్ టీకాల ప్రభావం, ఇతర ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేయను న్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం 'హృదయ జ్యోతి', 'గృహ ఆరోగ్య' పథకాలను అమలు చేస్తోంది. పూర్తి వివరాలు మీ కోసం...కర్ణాటకను హార్ట్ ఎటాక్ భయపెడుతుంది. గత కొన్ని రోజులుగా వరుసగా యువత గుండెపోటుతో మృతి చెం దడం స్థానికంగా కలకలం రేపుతుంది. కర్ణాటక యువతలో పెరుగుతున్న గుండెపోటు మరణాల పట్ల ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి సిద్ధ రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి కాం ణాలు గుర్తించి.. ఈ సమస్య పరిష్కారం కోసం ఒక కమిటీని కూడా నియమించారు. గత నెలలో అనగా జూన్‌లో ఒక్క హాసన్ జిల్లాలోనే ఇరవై మందికి పైగా గుండెపోటు కారణం గా మరణించడం చర్చనీయాంశంగా మారింది. మంగళవా రం నాడు కూడా 27 ఏళ్ల సంజయ్ అనే యువకుడు గుండెపోటుతో చనిపోయాడు.ఈ గుండెపోటు మరణాలకు గల కారణాలు, ఇందుకు పరిష్కారం చూపాలంటూ సీఎం సిద్ధ రామయ్య జయదేవ హృద్రోగ ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్‌ను ఆదేశించారు. ఆయన నేతృత్వంలో ఉన్నతస్థా యి కమిటీని నియమించారు. పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దీని గురించి ఎక్స్ వేదికగా సిద్ధ రామయ్య పోస్ట్ చేశారు. యువకుల్లో ఆకస్మిక మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేశామని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా తెలిపారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిని పరీక్షించి, సమస్యలను విశ్లేషించాలని కమిటీకి సూచించారు.కొవిడ్ టీకాల ప్రభావం, గుండె సంబంధిత సమస్యలపై అధ్యయనం కొనసాగుతోందని సీఎం వెల్లడించారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక మరణాల వెనుక గల కారణాలను గుర్తించి.. వాటిని నివారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం హృదయ జ్యోతి, గృహ ఆరోగ్య వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు.యువత, అమాయక ప్రజల జీవితాలు తమకు చాలా ముఖ్యమని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా ఆకస్మిక మరణాల వెనుక ఉన్న అసలు కారణాలను గుర్తించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వాటిని నివారించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.డాక్టర్ రవీంద్రనాథ్ మార్గదర్శకత్వంలోని నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కర్ణాటకలో ఒక్కసారిగా ఇన్ని గుండెపోటు మరణాలు నమోదు కావడం పట్ల జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఆ హక్కు ఆయనది మాత్రమే.. దలైలామా వారసుడి ఎంపికపై భారత్ స్పందన

**న్యూఢిల్లీ:** దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలకు ధర్మశాల ముస్తాబయ్యింది. మెక్లియోడ్‌గంజ్‌లోని ప్రధాన ఆలయమైన సుగ్లగ్‌ఖాంగ్‌లో వేడుకలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు భారత ప్రభుత్వం తరఫున హాజరు కాబోతున్నారు. తాజాగా.. దలైలామా వారస త్వం ఎంపికపై చర్చ నడుస్తుండడంతో ఆయన స్పందించారు. తన వారసుడి ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు గురువారం ప్రకటించారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ అదుపులో ఉండే వ్యక్తిని దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దలైలామాదే అంతిమ నిర్ణయమని కిరణ్ రిజిజు అన్నారు. "15వ దలైలామా ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుంది. దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడు తప్ప మరెవరికీ లేదు. దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ అత్యంత ముఖ్యమైనది. తన వారసుడిని నిర్ణయించే హక్కు దలైలామాకే ఉంది" అని కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త దలైలామాను తామే ఎన్నుకుంటామంటూ చైనా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై 14వ దలైలామా టెన్జిన్ గ్యాట్సో బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దలైలామా ఎంపిక 600 సంవత్సరాలుగా బౌద్ధ సంప్రదాయాల ఆధారంగానే జరుగుతోందని, తాను ఏర్పాటు చేసిన గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్ తదుపరి దలైలామా ఎంపిక ప్రక్రియ ను చేపడుతుందని, ఇందులో ఎవరి జోక్యం ఉండబోదని కుండబద్ధలు కొట్టారు. దలైలామా తన వారసుడు చైనా వెలుపల జన్మించాలని, బీజింగ్ నుంచి ఎంపిక చేసిన వ్యక్తిని ఎవరినైనా తిరస్కరించాలని ఆయన సూచించారు. అయితే చైనా 14వ దలైలామా ప్రకటనపై అభ్యంతరాలు వ్యక్తం చేసిం ది. టిబెట్ చైనాకి చెందిన భూమిగా పేర్కొంటూ.. దలైలామా ఎంపికపై తమకే హక్కు ఉందని డ్రాగన్ వాదిస్తోంది. దలైలామా, పాంచెన్ లామా, ఇతర ప్రముఖ బౌద్ధ గురువుల ఎంపిక తప్పనిసరిగా 'గోల్డెన్ అర్న్' పద్ధతిలో.. అదీ చైనా ప్రభుత్వ ఆమోదంతోనే జరగాలి అని చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. ఈ పద్ధతి 18వ శతాబ్దంలో చింగ్ వంశాధిపతి ప్రవేశపెట్టిన విధానమని పేర్కొన్న ఆమె.. చైనా ప్రభుత్వం మత స్వేచ్ఛకు కట్టుబడి ఉందని, అలాగని మత సంబంధిత వ్యవహారాలపై నియంత్రణలు, బౌద్ధ గురువుల నియామకాల కోసం ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి అని ఆమె గుర్తు చేశారు. దలైలామా వారసుడి ఎంపికను బీజింగ్ ఆమోదించాలన్న చైనా డిమాండ్‌పై అమెరికా ఇప్పటికే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇందుకోసం ఆ దేశ పార్లమెంట్‌లో ఓ ప్రత్యేక చట్టాన్ని కూడా చేసింది. వారసత్వంలో జోక్యం చేసుకోవడం మానేయాలని, మత స్వేచ్ఛను గౌరవించాలని చైనాను కోరుతూనే ఉంటుందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తాజాగా తెలిపారు. ఇప్పుడు భారత్ కూడా ఆ జాబితాలో చేరింది. టిబెటన్ సంప్రదాయంలో.. ఒక సీనియర్ బౌద్ధ సన్యాసి ఆత్మ అతని మరణం తర్వాత ఒక చిన్నారి శరీరంలోకి ప్రవేశించి.. పునర్జన్మ పొందుతుందని నమ్ముతారు. జూలై 6, 1935న టిబెట్ క్వింఘై ప్రావిన్స్‌లోని ఒక రైతు కుటుంబంలో జన్మించిన టెన్జిన్ గ్యాట్సోను.. రెండేళ్ల వయసులో 14వ దలైలామా గుర్తించారు. అయితే కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ నేతృత్వంలోని చైనా దళాలు టిబెట్‌ను ఆక్రమించుకున్నాయి. 1959లో టిబెట్ దైవభూమి లాసాలో తిరుగుబాటు విఫలం తర్వాత వెయ్యి మందికిపైగా బౌద్ధ సన్యాసులతో దలైలామా భారత్‌కు శరణార్థిగా వచ్చి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు.



## పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందంజ

-మొదటిపేజీ తరువాయి

యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హెూటల్‌కు ఖర్గే చేరుకున్నారు.

అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హెూటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖార్గేతో భేటీ కానున్నారు.

జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది

## భారత్‌పై 'ఆర్థిక బంకర్ బస్టర్'

ఇంటర్నెట్‌డెస్క్: రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. జైశంకర్ వాషింగ్టన్‌లో జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. "మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలి" అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జటిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్–అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

## కేరళలో విషాదం..

## కూలిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం

కేరళలో విషాదం చోటు చేసుకుంది. కొట్టాయంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలోని ఒక భాగం కుప్పకూలిపోయింది. ఈ ఘోర ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. పలువురు గాయపడ్డారు. అధికారులు వెల్లడించిన వివరాలు ప్రకారం ఆసుపత్రిలోని 14వ వార్డుకు ఆనుకుని ఉన్న భవనం ఉదయం 11 గంటల ప్రాంతంలో కూలిపోయింది. తక్షణమే అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది ముందు జాగ్రత్త చర్యగా దాదాపు వంద మంది రోగులను అక్కడి నుంచి తరలించారు. ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అధికారులు ఆసుపత్రి వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయారేమోనని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటన స్థలాన్ని ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ పరిశీలించారు. అధికారులు ఈ భవనం వాడుకలో లేదని అధికారులు చెబుతున్నారు. అయితే, భవనం కూలిపోవడానికి కొన్ని నిమిషాల ముందు కూడా ఆసుపత్రిలో రోగులు ఆ టాయిలెట్లను ఉపయోగించారంటూ కొందరు తెలిపారు.

## భాజపాతో 'చేయి'కలిపింది



అహ్మదాబాద్: కాంగ్రెస్‌తో తమకు పొత్తు లేదని ఆప్ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన 'ఇండియా' కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమేనన్నారు. గురువారం ఆయన అహ్మదాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. 2027లో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు ఇప్పుడు భాజపా, కాంగ్రెస్‌లను కాకుండా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. "కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు. ఒకవేళ ఏదైనా పొత్తు ఉందనుకుంటే.. విశావదర్ ఉప ఎన్నికల్లో వాళ్లెందుకు మాపై పోటీ చేశారు? మమ్మల్ని ఓడించాలని చూశారు. ఓట్లు చీల్చి ఆప్‌ను ఓడించేందుకు కాంగ్రెస్‌ను భాజపా పంపించింది. కాంగ్రెస్ విఫలం కావడంతో భాజపా వారిని చీవాట్లు కూడా పెట్టింది. 'ఇండియా' కూటమి కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే. ఇప్పుడు మా వైపు నుంచి ఎలాంటి పొత్తు లేదు" అన్నారు. ఇటీవల గుజరాత్‌లోని విశావదర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ నేత గోపాల్ ఇటాలియ విజయం సాధించిన విషయం తెలిసిందే. భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై 17వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నితిన్ రణ్‌పారియాకు కేవలం 5501 ఓట్లు మాత్రమే వచ్చాయి. గుజరాత్‌లో నేటి నుంచి గుజరాత్ జోడో అభియాన్‌ను ప్రారంభిస్తున్నట్లు కేజ్రీవాల్ తెలిపారు. దీని ద్వారా ప్రజలు తాము ఇచ్చిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఆప్‌లో చేరొచ్చన్నారు. తమ కార్యకర్తలు కూడా ప్రతి ఇంటిని సందర్శిస్తారన్నారు. ఆప్ యువకుల పార్టీ అని, అవినీతి రహిత గుజరాత్‌ను కోరుకునే యువత పెద్ద సంఖ్యలో తమతో కలిసి రావాలని ఈ సందర్భంగా కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు.

# జాతీయ పతాక రూపకర్త



భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమాధికారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. స్వాతంత్ర్య సమరయోధునిగా, వ్యవసాయ, భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యాటకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెంకయ్యను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సందర్భం అనివార్యం. 1878 ఆగస్టు 2న కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లెలో, జన్మించిన వెంకయ్య, భట్లపెనుమర్రిలో విద్యాభ్యాసం ముగించుకొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు.మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచేసారు. అతని జ్ఞాన దాహం అంతులేనికి. శ్రీలంక వెళ్ళి కొలంబోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహోర్ లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సంస్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడే వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు. 1899 – 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరేకంగా, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశకులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పన గురించి చర్చలు జరిపారి.

1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు. 1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతో జాతీయ పుస్తక రచన గావించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యనిర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్ బి.ఎన్.శర్మ ఉత్తేజకరమైన పీఠిక రాశారు.1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్నం చిహ్నముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంకయ్యను ఆ సమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని కోరారు. మహాత్ముడు సూచించిన ప్రకారంగానే, ఒక జెండాను సమకూర్చాడు వెంకయ్య. అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన, తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు. "మడత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది. 1947, జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం. పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హోమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయన బెంగుళూరు, మద్రాసు లలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారిలో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు. 1906 నుండి 1922 వరకు జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాసముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగించారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు. ఆయన కృషిని ఆనాటి బ్రిటీషు ప్రభుత్వముకూడా గుర్తించడముతో ఆయనకు "పత్తి వెంకయ్య" అని పేరు వచ్చింది. తరువాత నెల్లూరు చేరి, 1924 నుండి 1944 వరకు అక్కడే ఉంటూ మైకా (అభ్రకం) గురించి పరిశోధన చేశారు. వజ్రకరూరు, హంపిలలో ఖనిజాలు, వజ్రాలు గురించి విశేషంగా పరిశోధనలు జరిపి ప్రపంచానికి తెలియని వజ్రపు తల్లిరాయి అనే గ్రంథం రాసి 1955లో దాన్ని ప్రచురించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత ప్రభుత్వం వెంకయ్యను ఖనిజ పరిశోధక శాఖ సలహాదారుగా నియమించింది. ఆ పదవిలో ఆయన 1960 వరకు పనిచేసారు. అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయ స్థితిలో ముగిసింది.1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపి వేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు ' త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు. అంతిమదశలో విజయవాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు మున్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు. ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964 లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహావిష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.

## రాంచందర్ రావు నేతృత్వం

# బిజెపికు ఆశాజనకం

తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ, భారతీయ జనతా పార్టీకి తగిన పునర్నిర్మాణం అత్యవసరమై ఉంది. బహుముఖ సమస్యలు, లోపాలు, విభేదాల మధ్య బీజేపీకి స్థిరతనిచ్చే నాయకత్వం కోసం అన్వేషణ కొనసాగింది. అటువంటి సమయంలో పార్టీకి నూతన అధ్యక్షుడిగా న్యాయవాది, రాజకీయ విశ్లేషకుడు, ఉద్యమ నేత ఎన్. రాంచందర్ రావు బాధ్యతలు చేపట్టడం ఒక ఆశాజనక పరిణామం. పౌరహక్కుల పరిరక్షణకు తన వృత్తి జీవితాన్ని అంకితం చేసిన ఆయన, ఇప్పుడు పార్టీ హక్కులను రక్షిస్తూ, క్యాడర్ చైతన్యాన్ని మేల్కొలిపే మార్గదర్శిగా మారే అవకాశముంది. రాంచందర్ రావు రాజకీయాల్లో నిబద్ధత, న్యాయబద్ధత, సంయమనం అనే మూల విలువలతో కొనసాగుతున్న నాయకుడు. ఆయన వృత్తి జీవితంలో న్యాయస్థానం వేదికగా న్యాయ పోరాటాలు చేసిన తీరు, ప్రజా సమస్యలపై తనదైన శైలిలో ప్రశ్నించిన తీరు, శాసన మండలిలో వాదనల్లో నిరూపించిన నైపుణ్యం... ఇవన్నీ ఆయన సామర్థ్యానికి నిదర్శనాలు. ఎలాంటి ప్రచారాలకీ, పదవులకీ గురి కాకుండా, స్వయంగా ఓ వృత్తిపరమైన, సేవా పూరితమైన వ్యాపకం ద్వారా రాజకీయ వేదికపైకి వచ్చిన ఆయనకి కలిగిన విశ్వసనీయత బీజేపీకి కొత్త శక్తిని సమకూర్చే అవకాశం ఉంది. రాష్ట్ర బీజేపీలో ముడిపడి ఉన్న వర్గీయ పోరాటాల నివారణ రాంచందర్ రావు ముందున్న తొలి సవాల్. పార్టీ కేంద్రానికి అత్యంత సన్నిహితంగా ఉన్న నేతల వర్గం, స్థానికంగా ప్రజల్లో మద్దతు గడించిన నేతల వర్గం మధ్య నెలకొన్న విభేదాలను సమర్థంగా సమతుల్యం చేయగల నేతగా ఆయనపై అంచనాలు ఏర్పడుతున్నాయి. ఎందుకంటే ఆయన ఎలాంటి వర్గానికీ వీరాభిమానిగా కాదు, బీజేపీ వ్యవస్థానికే శ్రద్ధగల వాడిగా గుర్తింపు పొందారు. ఎవరి అభిప్రాయాన్నయినా వినగల ఓర్పు, ఒత్తిళ్ల లోను సంయమనం పాటించే చిత్తశుద్ధి ఆయన ప్రత్యేకత. ఈ లక్షణాలు వర్గ పోరును పరిష్కరించడంలో ఆయన్ని దృఢమైన మధ్యవర్తిగా నిలబెట్ట గలవు.

గత ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో టికెట్లు లభించక, ప్రచారంలో ప్రాధాన్యత రాకపోయిన నాయకులు, కార్యకర్తలు – వీరిలో ఏర్పడిన అసంతృప్తిని పరిష్కరించాల్సిన బాధ్యత కొత్త నాయకత్వంపై ఉంది. రాంచందర్ రావు వీరిని కలిసే దశలో నేరుగా స్పందించే వ్యక్తి. ఆయనకు బాధితుల బాధను అర్థం చేసుకునే సామర్థ్యమే కాదు, సంస్థాగత పరిష్కారాలను క్రమబద్ధంగా అమలు చేసే పరిపక్వత కూడా ఉంది. అందువల్ల అసంతృప్తులను మాటలతో కాదు, చర్యలతో చల్లార్చగల నేతగా ఆయన నుంచి పార్టీ కార్యకర్తలు ఆశలు పెట్టుకున్నారు. తెలంగాణ బీజేపీలో పెద్ద సమస్యగా మారిన అంశం క్యాడర్ నిరాసక్తత. కార్యకర్తలు అనిశ్చిత స్థితిలో ఉండడం, విభిన్న వర్గాలకు దూరంగా మారడం, ఆధునిక ప్రచార పద్ధతులకు లోబడిన కొందరు నాయకుల చేతుల్లో పార్టీ పరిమిత మవడం వల్ల గ్రాస్ రూట్ స్థాయిలో అసంతృప్తి తలెత్తింది. రాంచందర్ రావు నియోజకవర్గ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు, బూత్ స్థాయిలో తిరిగి పనిచేసే స్వచ్ఛత కలిగిన గుణాత్మక కార్యాచరణను రూపొందించే సామర్థ్యం కలిగిన నేత. ఆయన వ్యక్తిగత జీవితంలో ఉండే క్రమశిక్షణను పార్టీలోకి చేర్చి, ఒక చక్కటి చైతన్యాన్ని నింపగలరన్న విశ్వాసం కార్యకర్తల్లో ఉంది. కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలు – ముఖ్యంగా ఇతర పార్టీల నుంచి చేరిన వారితో సామరస్యం నెలకొల్పడమన్నదీ ఓ సవాల్. పాతవారిని నిర్లక్ష్యం చేయకుండా, కొత్తవారిని ఆసక్తితో కలుపుకుంటూ... ఈ రెండు వర్గాల మధ్య సంభాషణకు వేదికగా ఉండగల నాయకుడు రాంచందర్ రావు. ఆయన మాట్లాడే తీరులో పొలిటికల్ శబ్దం కన్నా, సామరస్యాన్ని సూచించే సున్నిత భాష ఉంటుంది. అలాంటి చతురత రాజకీయాల్లో కొద్దిమందికే సాధ్యం. తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్నప్పటికీ, బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడలేక. పోవడంలో ప్రధాన కారణం – రాజకీయ దూకుడు లేకపోవడమే. ఈ స్థితిని మారుస్తూ, నిరుద్యోగం, విద్యా, వ్యవసాయ సమస్యలపై బలమైన ఉద్యమాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత రాంచందర్ రావుపైనే ఉంది. ఆయన గతంలో న్యాయ వేదికలపై చేసిన ఉద్యమాలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్యమంలో పాల్గొన్న తీరు ఇప్పుడు బీజేపీ ఉద్యమాల్లో ప్రత్యక్షించాల్సిన మార్గాన్ని సూచిస్తాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పార్టీకి ఇప్పుడే వ్యూహాత్మక ప్రణాళిక అవసరం. బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ, సోషల్ మీడియా ప్రచార వ్యూహాలు, సామాజిక వర్గాల తత్వాల అర్థం, వాటిపై అవగాహన కలిగిన ప్రణాళికలు... ఇవన్నీ రాంచందర్ రావు వంటి పరిణతితో కూడిన నాయకుడి చేతిలో రూపొందితేనే విజయవంత మవుతాయి. రాంచందర్ రావు న్యాయవాది కాబట్టి, విశ్లేషణాత్మకంగా ఆలోచించే శైలి ఆయన రాజకీయ నిర్ణయాలకు కూడ అన్వయించ గలదు.

పోటీదారుల గౌరవాన్ని నిలుపుతూ, వారిని సమర్థవంతంగా ఉపయోగించుకునే విధానాన్ని అమలు చేయగల నాయకుడిగా రాంచందర్ రావు వ్యవహరించ గలరన్న నమ్మకం ఉంది. పార్టీలో పోటీ తత్వాన్ని అంతరంగిక విభేదంగా కాక, బలంగా మార్చే శక్తిని ఆయన దృక్పథం కలిగించి చూపగలదు. ఎవరి వైపు మొగ్గు చూపక, పార్టీ ప్రయోజనాలకే పెద్దపీట వేసే నైతిక స్థైర్యం ఆయన వ్యక్తిత్వాన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది.రాంచందర్ రావు కు గల ప్లస్ పాయింట్స్...ఆయన తక్కువ గొడవలతో, ఎక్కువ ప్రభావాన్ని చూపగల నాయకుడు. వాదనకు పదును, వ్యవహారానికి సంయమనం కలగలిపిన నాయకుడు. వర్గీయ సర్దుబాట్లకు అనువైన వ్యక్తిత్వం. న్యాయవాది శైలి ద్వారా వ్యవస్థాపిత రాజకీయం.ఢిల్లీ మద్దతుతో పాటు, రాష్ట్ర క్యాడర్‌కు అవగాహన ఉన్న వ్యక్తి. దూకుడు రాజకీయం కాకుండా, దృఢమైన వ్యవస్థాపక దిశలో పార్టీని నడిపించే శక్తి. ఇవన్నీ సమీక్షిస్తే, బీజేపీకి రాంచందర్ రావు నాయకత్వం ఒక వ్యూహాత్మక వనరుగా మారవచ్చునన్న అంచనాలు కొట్టిపారేయ లేనివి. పార్టీకి నూతన దిశ, క్యాడర్‌కి ప్రేరణ, ప్రజల్లో విశ్వాసం, రాజకీయ ప్రత్యామ్నాయంగా నిలవగల సామర్థ్యం – ఈ నాలుగు అంశాల సమ్మిళితి ఈ నాయకుడిలో కనిపిస్తుంది. ఈ సందర్భంగా బీజేపీ తన గమనాన్ని క్రమబద్ధత, క్రమశిక్షణ, ప్రజాసమస్యల పట్ల స్పందనలతో నింపుకుని ముందుకు నడిచే అవకాశాన్ని చేజార్చు కోకూడదు. నాయకత్వ మార్పు అపహాస్యం కాకూడదు. రాంచందర్ రావుతో ఆ అవకాశం ఇప్పుడు బీజేపీ ముందుంది. ఆ అవకాశాన్ని ఎంతవరకు వినియోగించు కుంటుందో? ఏ మేరకు సఫలీకృతం అవుతుందో! వేచి చూడాలి.

## నాణ్యత, నైపుణ్యాలు లేని

# చదువులేల?

పుస్తకాల బరువులు పెరుగుతున్నాయి. బట్టీచదువులతో జ్ఞానం విద్యార్థుల మస్తకాలను తాకడంలేదు. నేటి విద్యావ్యవస్థలో చోటుచేసుకుంటున్న హంగులు, ఆర్భాటాలు, ప్రచారాలు 'విగ్రహం పుష్టి- నైవేద్యం నష్టి' అనే సామెతను తలపిస్తున్నది. పిల్లల చదువులవలన తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోయశక్యం గాని విధంగా తయారైంది. చిన్న వయసు చదువుల పేరుతో నీరుగారిపోతున్నది. వ్యాపారంగా మారిన చదువుల వలన బాల్యం మొద్దుబారిపోతున్నది. నేటి చదువులు పుస్తకాలు మోయడానికి, బట్టీ పట్టి, ర్యాంకులు సాధించడానికే పరిమితం కావడం వలన ప్రతిభకు నిర్వచనం మారిపోయింది. ప్రపంచం విజ్ఞాన రంగంలో ఎంతో ముందుకు దూసుకుపోతున్నది. ఇతర గ్రహాలపై అన్వేషణ కొనసాగుతున్నది. భారతదేశం కూడా సూర్యచంద్రాదులపై పరిశోధనలు చేస్తున్నది. అంతరిక్షంలోను, అణు, సాంకేతిక రంగాల్లోను దేశం ముందుకు దూసుకుపోతుంటే, ఇంకా మన విద్యా వ్యవస్థలో పరిశోధనాత్మకతకు, సాంకేతికతకు తావివ్వకుండా కంఠస్థంతో విద్యార్థులు కాలం నెట్టుకురావడం దేనికి సంకేతం? కృత్రిమ మేధస్సు ఉగ్రూతలూగిస్తూ ఉరకలేస్తుంటే, సాంఘిక మాధ్యమాలు వీక్షకులకు ఊపిరి సలపనీయడం లేదు. అంతరిక్షంలో అద్భుతాలు జరుగుతున్నాయి. స్పేస్‌వాక్ చేసి అంతరిక్షయానంలో ఎదురైన ఆటంకాలను అవలీలగా జయించి విజేతగా భూమికి అడుగిడిన సునీతా విలియమ్స్ సాహసాన్ని చూశాం. అంతరిక్షంలోకి అడుగిడిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు శుభాసీస్సులందించాం. విజ్ఞానం ఇంతగా వికసించి, గ్రహాంతరయానానికి దారులు వెదుకుతుంటే, ఇంకా మనం విద్యావ్యవస్థను మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేసుకోలేక ఇబ్బందులుపడుతున్నాం. బట్టీ చదువులకు స్వస్తి చెప్పలేకపోతున్నాం. ఇంకా మార్కులు, ర్యాంకులంటూ మూస పద్ధతిలోనే పయనిస్తున్నాం.బండెడు పుస్తకాలను విద్యార్థులకు అంటగట్టి, ఫీజుల పేరుతో మోయలేని ఆర్థిక భారాన్ని తల్లిదండ్రులనెత్తిన పెట్టడం భావ్యమా? మారుతున్న కాలానికి అనుగుణంగా చదువుల్లో గుణాత్మకమైన మార్పురావాలి. విద్యార్థుల భవిష్యత్తుకోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి.విద్యాబోధనలో సులభమైన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వాటిని అందుకుని నాణ్యతా ప్రమాణాలగల విద్యను భావితరాలకు అందించాలి.విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య గల సంబంధం కేవలం తరగతి గదులకే పరిమితమయ్యే గురుశిష్యుల సంబంధం మాత్రమే కారాదు. విజ్ఞానాన్ని ప్రపంచం నలుచెరగులా వ్యాపింప చేసి, అభివృద్ధికి ఆలంబనగా ఉండాలి. ఉపాధ్యాయులు నవప్రపంచ నిర్మాతలు. విద్యార్థులకు మార్గ నిర్దేశకులు. విశ్వానికి వెలుగురేఖలు ఉపాధ్యాయులు. అజ్ఞానమనే అంధకారంనుండి విజ్ఞానమనే వెలుగువైపు పయనింప చేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సాధ్యం. ప్రపంచ ప్రగతి సాధన ఉత్తమ విద్య ద్వారా మాత్రమే సాధ్యం. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను నెలకొల్పి, విద్యార్థుల్లో నైపుణ్యానికి ఉపాధ్యాయులు, విద్యావంతులు కృషి చేయాలి. కంఠస్థం చేయడం వలన కంఠశోష తప్ప ప్రయోజనం శూన్యం. దురదృష్టవశాత్తూ ఈనాటికీ ప్రపంచంలో చాలా మందికి విద్యావకాశాలు గగనకుసుమంలా మారాయి. కొన్నిదేశాల్లో స్త్రీలకు చదువుకునే స్వేచ్ఛ లేదు. మరికొన్ని దేశాల్లో కుటుంబాల ఆర్థిక స్తోమత సరిగా లేక, చదువుకునే అవకాశాలు మృగ్యమైపోతున్నాయి. బాలకార్మికులుగా, వీధిబాలల్లా మిగిలిపోతున్నారు. ఒకవైపు ఇలాంటి పరిస్థితులు తాండవిస్తుంటే మరొకవైపు నాణ్యత లేని విద్యవలన ఉద్యోగావకాశాలు సన్నగిల్లుతున్నాయి. నైపుణ్యం లోపించిన చదువులవలన ప్రపంచ ప్రగతి సాధ్యం కాదు. ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంఉపాధ్యాయులు అంకితభావంతో కృషిచేసి, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలి. విద్య ప్రాధాన్యతను పెంచే విధంగా సంస్కరణలు రావాలి. నిజమైన విద్యకోసం పాటుపడాలి. సాంకేతిక రంగాన్ని చెడిపోవడానికే వినియోగించుకునే ధోరణిలో మార్పురావాలి. వాస్తవ ప్రపంచానికి దూరంగా, రంగుల లోకంలో విహరిస్తూ పెనుభారంగా తయారైన యువత చాలా ప్రమాదకరం. ఊహల్లో తేలియాడే ప్రపంచానికై ఉగ్రూతలూగుతున్న యువతను సంస్కరించాలి. తల్లిదండ్రుల దృక్పథంలో కూడా మార్పు రావాలి. తల్లిదండ్రులు ఒక స్థాయి వరకు తమ పిల్లలను తమ వద్దే పెరిగేటట్టు చూడాలి. బాహ్య ప్రపంచంలోని అనైతిక ధోరణులవలన కలిగే పర్యవసానాల గురించి తెలియచెప్పాలి. ఉపాధ్యాయులు కూడా తమ వృత్తి పట్ల అంకితభావం ప్రదర్శించాలి. భావితరాలను మేధాశక్తి సుసంపన్నులు తయారు చేయడంలో వారిపట్ల గురుతరమైన బాధ్యత ఉంది. ఉపాధ్యాయుల ఆలోచనల్లోనే నిజమైన దేశనిర్మాణం ఆధారపడి ఉంది. విద్య అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం. విద్య ద్వారా సాధించలేనిదంటూ ఏదీ లేదు. అలాంటి నాణ్యమైన విద్య దేశంలో ప్రతీ ఒక్కరికీ అందాలి. సక్రమమైన విద్యవలన విద్యావంతులు విభిన్నరంగాల్లో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి దేశాభివృద్ధిని శిఖరాగ్ర భాగంలో నిలబెట్టగలరు. ప్రపంచగతిని మార్చగలరు. మనిషి మానసిక ఎదుగుదలకు, వ్యక్తిత్వ వికాసానికి విద్య అవసరం. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రావాలి. విద్యార్థులను అన్నిరంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దాలి. అప్పుడే మనం ఆశించిన నిజమైన దేశాభివృద్ధి, ప్రపంచాభివృద్ధి సాధ్యపడుతుంది. విద్యార్థులంతా చక్కని విద్యాసాధనతో విలువలతో కూడిన నవప్రపంచాన్ని సృష్టించాలి. వర్తమాన సమాజం తప్పుటడుగులేస్తున్నది. తప్పటడుగుల దశలో పిల్లలను సరిదిద్దకపోవడమే ఇందుకు కారణం. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రాణించాలంటే వారిలో విలువలను పెంపొందించాలి. 'సంపాదన కోసమే చదువు' అనే భ్రమను తొలగించాలి. ఆహ్లాదకరమైన కుటుంబ వాతావరణంలో పిల్లలు పెరగాలి. కుటుంబ వాతావరణం సరిగా లేకపోతే బాలల భవితవ్యం ఆగమ్యగోచరమవుతుందన్న సత్యం గ్రహించాలి.

# ఈ నెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా


**భువనగిరి, జూలై 03( ప్రభాత సూర్య):** ఈనెల 9 దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్ భువనగిరిలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. 2014 నుండి అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం పరిశ్రమలతో పాటు, వ్యవసాయ రంగంలోను అనేక ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవని అన్నారు. చరిత్రాత్మక ఉద్యమంతో వాటిని మోదీ ప్రభుత్వం పక్కనపెట్టి దొడ్డిదారిన మరోరూపంలో అమలకు పూనుకుంటుందని విమర్శించారు. కార్మిక కోడ్‌లు ద్వారా కార్మికుల హక్కులు కాలరాసి, పారిశ్రామిక యజమానులకు అధికారాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పటిష్టం చేయడానికి బదులు నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీని ఉరితీస్తున్నారని అన్నారు. పని దినాలను 200కి పెంచాలన్న డిమాండ్‌ను పట్టించుకోవటం లేదని, రోజు కూలీ రూ.600 గా నిర్ణయించాలనె డిమాండ్ మోదీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదదినట్లు ఉందని అన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీనే సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలని, వేతనం పెంచాలని, ఆధార్ అనుసంధానం తప్పనిసరి వద్దు అని చెప్పిన మోదీ సర్కార్ వీటిని పట్టించుకోవడంలేదని విమర్శించారు.




గ్రామీణ ఉపాధి, ఆహార భద్రత, గృహ హక్కు, విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకత, దళిత, ఆదివాసీ, మహిళా హక్కులు, కౌలురైతులకు గుర్తింపు, మద్దతు ధరకై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లతో నిర్వహిస్తున్న సమ్మెలో, గ్రామీణ నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శులు సిరుపంగి స్వామి, గుంటోజి శ్రీనివాసాచారి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలి

**-విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలి**
**-యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**





**అనంతపురం, జూలై 03( ప్రభాత సూర్య):** కళ్యాణ్ దుర్గం పట్టణం: రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగలం పాద యాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాత సమయాన్ని కొనసాగించాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంత పురం జిల్లా కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఆర్డిఓ కార్యాలయం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులతో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కోర్స్ పూర్తిచేసుకున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు చిన్నాచితకా పనులు చేసుకుంటున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మా ప్రభుత్వం ఫీజు నెంబర్స్మెంటు వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు ఆ ప్రకటనలు చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో డబ్బులు ప్రకటించినప్పటికీ నేటికీ విద్యార్థుల ఖాతాలలో జమ కాక కళాశాలకు వెళ్తే సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కోర్స్ పూర్తిచేసుకుని ఉద్యోగం వచ్చినప్పటికీ సర్టిఫికెట్లు లేక చేతికి వచ్చిన ఉద్యోగం వెళ్లిపోయిందని బాధతో ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలు వైపు వెళ్తా ఉన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల కష్టాలు తీర్చి 6400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీను మరిచిపోయి విద్యార్థుల ఇబ్బందులు గుర్తించుకోకుండా అధికారంలోకి వచ్చిన ఏడాది పాలన బాగా జరిగిందంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు ఆలోచించడం లేదని మండిపడ్డారు. అదేవిధంగా ఎన్నికలలో ప్రధాన హామీగా ఉన్న పీజీ విద్యార్థులకు ఇచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77వ పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక దూరమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఈ సమస్యపైన జులై 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు తదనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమీకరించి చలో సీఎం కార్యాలయం పిలుపునిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్ నాయక్ మంజునాథ్ నియోజకవర్గ నాయకులు మౌళి మౌనిక ఐశ్వర్య నవీన్ పవన్ మురళి పండు అఖిల్ మోహన్ అజయ్ జగ్గు మను తదితరులు పాల్గొన్నారు.

# వరదలకు కొట్టుకుపోయిన బ్రిడ్జికి సొంత నిధులతో మరమ్మతులు

**బీజేపీ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 03( ప్రభాత సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం అల్లందేవిచెర్వు గ్రామంలోని రైతులు పొలాలకు వెళ్లే రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో ట్రాక్టర్లు,రైతుకూలీలను తీసుకువచ్చే ఆటోలు,ట్రాక్టర్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు మరియు రైతు కూలీలు సుర్వి రాజుగౌడ్ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి గత మూడు సంవత్సరాల క్రితం తన సొంత నిధులతో బ్రిడ్జిని వేయించడం జరిగింది,కానీ ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు అట్టి బ్రిడ్జి కొట్టుకుపోవడంతో మళ్లీ రైతుల విజ్ఞప్తి మేరకు గురువారం రాజు గౌడ్ ఆ బ్రిడ్జి మరమ్మతు కార్యక్రమాలను చేయించి మళ్లీ తిరిగి ఆ యొక్క రోడ్డును రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది దానికి అల్లందేవిచెర్వు గ్రామ రైతులు వారికి కృతజ్ఞతలు తెలియజేసి



హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సుర్వి రాజుగౌడ్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని దేశానికి వెన్నెముక రైతన్న అని,రైతులకు సేవ చేసే భాగ్యం తనకు కలగడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సుర్వి రవి గౌడ్,గుండు రవి గౌడ్,గుండు మల్లేశం గౌడ్,సుర్వి కృష్ణ గౌడ్,సుర్వి



కిష్టయ్య గౌడ్,అంతటి అంజయ్య గౌడ్, గోధుమ గడ్డ మల్లారెడ్డి,ఏర్పుల రాములు,సుర్వి జంగయ్య గౌడ్,సుర్వి పరమేష్ గౌడ్ సుర్వి నగేష్ గౌడ్ సుర్వి నరేష్ గౌడ్, సుర్వి జంగయ్య గౌడ్ మరియు రైతులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ప్రారం

**విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే మార్చాలి**



**వలిగొండ, జూలై 03( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో బొలుగు భాగ్యమ్మ తమ ఇంటి వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మ%శీ%, ఉండడం వల్ల వచ్చి పోయే ప్రజలుప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం గడుపుతున్నారు.గత కొద్ది రోజుల క్రితం కరెంట్ షాక్ తో నాలుగు గొర్రెలు చనిపోయాయి,మూడు రోజుల క్రితం నాకే కరెంట్ షాక్ రావడంతో రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందాను,ఇట్టి విషయం పైన ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, ఏఇ, డిఇ, ఈ విషయం పైన వెంటనే స్పందించి ఇక్కడి నుండి ట్రాన్స్ ఫార్మర్ ను వెంటనే తీసివేయాలని కోరుకుంటున్నారు. కొరితల కరుణాకర్, రైస్ మిల్ ఓనర్ తన అవసరం కోసం బాధితురాలు ఇంటి వద్ద అమర్చడం వల్ల ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు, అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని ఇప్పటికైనా తొలగించకపోతే మా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వలిగొండ సబ్ స్టేషన్ దగ్గర ధర్నా చేయడంతో పాటు ఎస్టీ ఆక్ట్ కింద కూడా కేసు నమోదు చేయాలబాధితురాలు కోరారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహ రెడ్డి, చిలకల మర్రి కనుక చారి, బండి రవి కుమార్ బోగారం దాసు, పోలేపాక చేమ్మయ్య, మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి జడ్పిటిసి బరిలో పాగర్తి సుధాకర్

**-బిజెపి పార్టీ తరపున పోటీ**



**ఖమ్మం(సూర్య ప్రతినిధి) :** నేలకొండపల్లి జడ్పిటిసి ఎన్నికల బరిలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ బరిలో ఉండనున్నారు. కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన పాగర్తి సుధాకర్ 15-20 ఏళ్లు వామపక్ష పార్టీలో పని చేశారు. బీసీ నాయకుడిగా పాలేరు నియోజకవర్గంలో గుర్తింపు పొందాడు. ఖమ్మం జిల్లాలో రజక సంఘం అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారు. బిజెపి పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి మండల కార్యదర్శి ఆ తర్వాత మండల అధ్యక్షుడిగా ఎదిగాడు. రాబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో రిజర్వేషన్ జనరల్ అయిన బీసీ అయిన బిజెపి అభ్యర్థిగా బరిలో నిలవటం ఖాయం.బిజెపి అభ్యర్థిగానే కాకుండా మండలం వ్యక్తిగత ఇమేజ్ సైతం ఉన్నది.పాగర్తి సుధాకర్ కు వ్యక్తిగత పరిచయాలు వామపక్ష పార్టీలో పనిచేసిన అనుభవం బీసీ నాయకుడిగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆయనకంటూ ప్రత్యేకమైన అభిమానాలు ఉన్నారు.మండలంలో పదుల సంఖ్యలో ఉన్న బిజెపి కార్యకర్తలను బిజెపి మండల అధ్యక్షుడు గా బాధ్యతలు తీసుకున్న తర్వాత 6 వేలకు పైగా బీజేపీ పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారు. ప్రధాన ప్రత్యర్థి పార్టీలు జనరల్ స్థానంలో బీసీలకు ఎలాగూ అవకాశం ఇవ్వవు కాబట్టి జడ్పిటిసి స్థానం జనరల్ అయినా బీసీ అయినా బిజెపి నుంచి బీసీ అభ్యర్థిగా పాగర్తి సుధాకర్ కి అవకాశం ఉంటుంది. ఒకవేళ మహిళ రిజర్వేషన్ కేటాయించిన సుధాకర్ సతీమణి బరిలో ఉంచేందుకు సిద్ధంగా ఉన్నారు. అన్ని ఎంపిటిసి స్థానాలలో అన్ని గ్రామ పంచాయతీలలో బిజెపి అభ్యర్థులను బరిలో దించేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. స్థానిక సంస్థలు జడ్పిటిసి ఎన్నికల్లో పాగర్తి సుధాకర్ బిజెపి తరపున ప్రధాన రాజకీయ పార్టీలతో ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

## ఆలూరు ఎరిస్వామి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగన్ మోహన్ రెడ్డి



**అనంతపురం, జూలై 03( ప్రభాత సూర్య):** బెంగుళూరులో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో, వైయస్సార్సీపీ యువ నాయకుడు ఆలూరు ఎరిస్వామి రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జగనన్న స్వయంగా కేక్ తినిపించి, ఎరిస్వామి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి శాలువాతో సన్మానించిన రజక నాయకులు**



**హైదరాబాద్, జూలై 03( ప్రభాత సూర్య):** నూతనంగా ఎన్నికైన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రాంచందర్ రావుని తన నివాసంలో గురువారం మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సన్మానించిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల రజక విద్యా సేవా సంక్షేమ సంఘం అధ్యక్షులు దేవలూటి శంకర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్. తదనంతరం గోపి రజక మాట్లాడుతూ రజక కులస్తుల ముఖ్యమైన డిమాండ్ ఎస్సీ జాబితాలో చేర్చడమే కాబట్టి తమరు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేయాలని కోరారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూహుస్నాబాద్ నుండి కొత్తపల్లి 4 వరసల రహదారి నిర్మాణం పనులు ఆయా శాఖల అధికారులు వేగంగా పర్మిషన్ లు ఇవ్వాలని టెండర్ విధానం పూర్తి చేసి రోడ్లు ఇరువైపుల చెట్లు నరకడం, తొలగించడం ఈ నెల చివరకల్ల పూర్తి చేయాలని రోడ్డు పనులు మొదలవ్వాలని ప్రతి పని ఒక టైం ఫ్రేమ్ పెట్టుకుని పనిచేయాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.అంతక్క పేట లో 220కెవి విద్యుత్ జంక్షన్ 10 ఎకరాల స్థల తహసిల్దార్ దగ్గర రెడీ గా ఉందని ట్రాన్స్కో అధికారులు వెంటనే ఆయా అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లెల గడ్డ వద్ద శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల కు సంబంధించిన స్థల సేకరణ పూర్తీ చేశామని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని అనుమతులు రాగానే ఇంజనీరింగ్ అధికారులకు అందిస్తామని తెలిపారు.కొత్తచెరువు బండ్ డెవలప్మెంట్ కోసం ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వాలని తెలిపారు.రంగనాయక సాగర్ నుండి నీటిని అందించడం కోసం బస్వాపూర్, పోరెడ్డి






పల్లి లో కాలువల భూ సేకరణ ప్రక్రియ అవార్డ్ స్టేజ్ పూర్తయిందని తెలిపారు.హుస్నాబాద్ నుండి జనగాం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణం ప్రపోజల్ స్టేజ్ లో ఉందనీ నాక్ సెంటర్ కోసం స్థల సేకరణ పూర్తయిందని తెలిపారు.హుస్నాబాద్ రింగ్ రోడ్డు ప్లానింగ్ చేసి మూలమలుపులు ఎక్కువగా లేకుండా వాహనదారులు సులభంగా వెళ్లేందుకు మ్యాపింగ్ చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు .హుస్నాబాద్ లో అర్టిఎ యూనిట్ ఆఫీస్ కోసం ల్యాండ్ అందించామని ప్రపోజల్ స్టేజ్ ఉందని తెలిపారు.డిగ్రీ కళాశాలలో పి జి కోర్సెస్ ఏం.కామ్ కోర్సు 60 సీట్లు మజూరైయ్యాయని, ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ అయిన ఇల్లు గ్రౌండింగ్ కలవాలని ఏంపిడిఓ, మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు.150 పడకల ఆసుపత్రి, కోహెడ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ క్యాంప్లెక్స్ నిర్మాణం, ఇండస్ట్రియల్ పార్కు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, సింగరాయకొండ ప్రాజెక్ట్ ద్వారా కొత్త ఆయకట్టుకు నీరు అందించడం కోసం కాలువల భూ సేకరణ పనుల, స్పోర్ట్స్ స్టేడియం లో ఆడిటోరియం, స్విమ్మింగ్ పూల్, జిమ్ ప్రపోజల్ గూర్చి తదితర అభివృద్ధి కార్యక్రమాల గూర్చి అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ రామ్మూర్తి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచిపై ప్రభుత్వం కీలక నిర్ణయం.. కమిటీ ఏర్పాటు


**హైదరాబాద్ :** శవ్యాప్తంగా సంచలనం సృష్టించి తీవ్రవిషాదం రేపిన సిగాచి పరిశ్రమ ప్రమాదం విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో ఉన్న ఆ పరిశ్రమలో ఏం జరిగిందో తెలుసుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చే?సంది. ఇందు?ల నలుగురు శాస్త్రవేత్తలు ఉన్నారు. ప్రమాదానికి కారాణాలు తెలుసుకొని భవిష్యత్‌లో ఇలాంటివి నివారించే ఉద్దేశంతో ఈ కమిటీ కీలక సూచనలు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి చైర్మన్ గా డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఉంటారు. డా.టి. ప్రతాప్ కుమార్, డా. సూర్య నారాయణ, డా.సంతోష్ గుగే సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దుర్ఘటనపై విచారణ చేసి బాధితులతో మాట్లాడి నెల రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. సిగాచి పరిశ్రమలో ప్రమాదంపై దర్యాప్తునకు నియమించిన కమిటీకి చైర్మన్‌గా ఉన్న డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ఎమెరిటస్ శాస్త్రవేత్తగా ఉన్నారు. సభ్యుడిగా ఉన్న టి. ప్రతాప్ కుమార్ ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్, సూర్యనారాయణ మాత్రం చెన్నైలోని సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో శాస్త్రవేత్తగా పని చేసి రిటైర్ అయ్యారు. సంతోష్ గుగే పుణేలోని నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ భద్రతా అధికారి ఉన్నారు. సిగాచి ఇండస్ట్రీలో అసలు ప్రమాదం ఎలా జరిగింది. రియాక్టర్ పేలుడు వల్ల ప్రమాదం జరగలేదని కంపెనీయే స్వయంగా చెబుతుంది. మరి ఇంత ఘోరానికి కారణం ఏంటి అనేది తేల్చాలని వెంకటేశ్వరరావు కమిటీని



ప్రభుత్వం ఆదేశించింది. పరిశ్రమలో భద్రతా లోపాలు ఉన్నాయా ఉంటే వాటిని కంపెనీ గుర్తించలేదా? ఇలా లోతైన దర్యాప్తు చేయాలని సూచించింది. దీంతోపాటు ఇలాంటి ప్రమాదకరమైన పరిశ్రమల్లో దుర్ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది కూడా సూచించనున్నారు. ఈ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ఫ్యాక్టరీల డైరెక్టర్ ప్రాథమికంగా విచారించారు. ఆ నివేదికను ప్రభుత్వానికి అప్పగించారు. ఈ నివేదికను అధ్యయనం చేసిన తర్వాత నిపుణుల కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాథమిక దర్యాప్తు నివేదికను ముందుగా ఈ కమిటీ పరిశీలిస్తుంది. అనంతరం పరిశ్రమలో పర్యటించి అక్కడి పరిస్థితులు తెలుసుకుంటుంది. పరిశ్రమ యాజమాన్యం, పరిశ్రమలో పని చేసే సిబ్బంది, కన్సల్టెంట్లు, ఇతర సంస్థల ప్రతినిధులు, అధికారులతో మాట్లాడబోతోంది.

# హైదరాబాద్ కు ఖర్గే

**హైదరాబాద్ :** గాంధీ భవన్లో శుక్రవారం ఖర్గే బిజీ బిజీగా గడపనున్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా మల్లికార్జున్ ఖర్గే ఉదయం గాంధీ భవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ నేతృత్వం వహిస్తున్నారు. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ నుంచి ఏఐసీసీలో ప్రాతినిధ్యంవహిస్తున్న కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, రేణుకా చౌదరి, జానారెడ్డి వంటి కొందరు సీనియర్ నేతలు పాల్గొంటారు. ఈ సమావేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై పూర్తి స్థాయిలో సమగ్ర విశ్లేషణ చేయనున్నారు. ప్రభుత్వ పాలనాతీరును, ప్రజా స్పందనను సమీక్షించనున్నారు. పార్టీలో అంతర్గత సమస్యల పరిష్కారంపైన ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్టీకి ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎదుర్కొనే వ్యూహాలపై చర్చ జరగనుంది. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై ఖర్గే ఈ సమావేశంలో దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం తర్వాత ఖర్గే గాంధీ భవన్‌లోనే పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సీఎం, పీసీసీ చీఫ్, సీనియర్ మంత్రులు సహా టీపీసీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారు. ఈ సమావేశంలో వారి నుంచి అభిప్రాయాలు, ఆలోచనలు, సూచనలు స్వీకరిస్తారు. పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలను సంసిద్ధం చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. పార్టీలో ఐక్యతను, క్రమశిక్షణను పెంపొందించేలా అఖిల భారత అధ్యక్షుడు ఖర్గే పలు సూచనలు చేసే అవకాశం ఉంది.దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను పటిష్టం చేసే కార్యక్రమాల్లో భాగంగా, తొలిసారిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే క్షేత్ర స్థాయి నాయకత్వాన్ని నేరుగా కలిసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఏ రాష్ట్రంలోనూ



కాంగ్రెస్ నాయకత్వం ఇలాంటి సభ నిర్వహించలేదని చెబుతున్నారు. జిల్లా, బ్లాక్, గ్రామ అధ్యక్షులను ఈ సమావేశం ద్వారా ఖర్గే నేరుగా కలవనున్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను సమీక్షించడం, సంస్థాగత లోపాలను సరిదిద్దేలా మార్గనిర్దేశం చేయడం, గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసే వ్యూహాలను ఇక్కడ చర్చించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశాలను, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పార్టీ అధ్యక్షుడు సూచనలు ఇవ్వనున్నారు.

ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొననున్న ఖర్గే

పార్టీ సంస్థాగత వ్యవహారాలపై గాంధీ భవన్‌లో, పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొననున్న ఖర్గే, ఈ పర్యటనలో ప్రజలతోనూ ముచ్చటించనున్నారు. ఇందుకోసం తెలంగాణ కాంగ్రెస్ ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం నుంచి బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఇందు కోసం తెలంగాణ జిల్లాల నుంచి జన సమీకరణ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల అమలు, వాటి ఫలితాలను ప్రజలకు వివరించనున్నారు. ఆరు గ్యారంటీ పథకాల అమలు తీరును, ప్రభుత్వ పాలన విజయాలను చెప్పే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ సభ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, యువత, కార్మికులు, రైతులను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. దీంతో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల విమర్శలను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తిప్పికొట్టే అవకాశం ఉంది.

## ఈ నెల 9 తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలి

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వ రైతు , కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో... మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో వచ్చిన మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తామని హామీ ఇచ్చి , అధికారంలోకి వచ్చాక విస్మరించారని అన్నారు. నూతనంగా తీసుకొచ్చిన వ్యవసాయ పాలసీ లో కనీస మద్దతు ధర ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. అభివృద్ధి పేరిట వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి ఫజల్ భీమా యోజన పథకం రైతుల కంటే , కంపెనీలకే లబ్ది జరుగుతుందని ఆరోపించారు. అమెరికా దేశంతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల... రైతులకు విఘాతం కలిగిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలని... అఖిల భారత సమ్మెలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## తగ్గేదే లేదు.. మీనాక్షి నటరాజన్‌కు తేల్చి చెప్పిన కొండా దంపతులు

**వరంగల్ :** వరంగల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన అంతర్గత సంక్షోభంలో కొండా దంపతులు ఏ మాత్రం తగ్గాలని అనుకోవడం లేదు. కొండా దంపతులు కావాలా.. తాము కావాలో తేల్చుకోవాలని ఇతర నేతలు అల్టిమేటం జారీ చేయడంతో చివరికి మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు వారిద్దరిని పిలిచి మాట్లాడారు వివరణ తీసుకున్నారు. కొండా దంపతులు కూడా పదహారు పేజీల్లో వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలపై, వారు చేస్తున్న వ్యవహారాలపై నివేదిక ఇచ్చారు. తర్వాత మీడియాతో మాట్లాడి తాము తగ్గేది లేదన్న సంకేతాలు ఇచ్చారు. తాను బలహీనవర్గాల ప్రతినిధినని ఎవరికీ భయపడబోనని కొండా మురళి స్పష్టం చేశారు. ఒకరిపై ఎప్పుడూ కామెంట్లు చేయమన్నారు. రేవంత్ రెడ్డి మరో పదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని కొండా మురళి విధేయత చూపారు. మంత్రికి సంబంధం లేకుండా ఆలయ కమిటీలు వేస్తున్నారు. మంత్రికి తెలియకుండా పోస్టింగ్ లు ఇస్తున్నారు. కడియం శ్రీహరి అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. పని చేసే వాళ్లపై రాళ్లు వేస్తారు. మేం ప్రజలకోసం పని చేస్తున్నామన్నారు. తన కుమార్తె రాజకీయాన్ని కొండా సురేఖ సమర్థించారు. ఎవరి రాజకీయాలు వాళ్లవని తన కుమార్తె పరకాల నుంచి రాజకీయాలు చేయాలనుకుంటున్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను బతికించడమే కొండా మురళి ఉద్దేశం. రాహుల్ ను ప్రధాని చేయడం, రేవంత్ అన్నను పదేళ్లు సీఎంగా ఉండటం నా ఉద్దేశం. లోకల్ బాడీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో అన్ని కాంగ్రెస్ గెలిచేలా పని చేస్తామన్నారు. కొండా మురళికి ఎమ్మెల్సీ కి అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు. మీనాక్షి నటరాజన్ దగ్గర కూడా వారు ఏ మాత్రం తగ్గలేదు. ఇతర నేతలపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. దీంతో ఇతర నేతలు, కాంగ్రెస్ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం: కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

**సి.బెళగల్ :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కేడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కి తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమాలను వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే వృద్ధాప్య పింఛన్లను వెయ్యి రూపాయలు పెంచి ప్రస్తుతం 4000 రూపాయలను అందిస్తుందని, వికలాంగుల పెన్షన్లను మూడువేల రూపాయలు పెంచి ప్రస్తుతం 6,000 రూపాయలు అందిస్తుందని తెలిపారు. అలాగే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. అలాగే దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తుందని, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించ్చారని, నిరుద్యోగుల కొరకు డీఎస్సీ నియామకాలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో గుంతలు లేని రహదారులు నిర్మాణాలు కొరకు మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కి బెళగల గ్రామస్తులు పోలకల్ నుండి కంపాడు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే సి బెళగల్ గ్రామంలో త్రాగునీటి సమస్యలు తీర్చాలని తెలిపారు. అలాగే ఈనెల చివరిలోపు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన దార్శనికతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పీర్ల దేవుళ్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్, సింగిల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ, ఎంపిటిసి ఈరన్న గౌడ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు పోలకల్ అమర్నాథ్, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కలిగించాలి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**జగిత్యాల/రాయికల్ :** ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని, రాయికల్ ప్రాంతాల్లో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. రాయికల్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. గురువారం రాయికల్ మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్ల ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని అధికారులను సూచించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.రోగులకు డైట్ ఫుడ్ అందించాలి పాలు,ఇడ్లీ, బ్రెడ్, ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలతో కూడిన ఆహారం అందించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్టి ఉంచుకొని సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య కేంద్రంలో ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు..ఆనంతరం మండల బొర్నపల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అలాగేఇటిక్యాల గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి,నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ ,ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, ఈపిఆర్ ఓ లక్ష్మణ్ రావు,వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# బిజినెస్

## మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభం

ప్రముఖ అభరణాల రిటైల్ చెయిన్ మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ మహేశ్వరంలోని ఐపి జనరల్ పార్క్‌లో తమ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. దీనిని గురువారం ముఖ్య అతిథి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంభిం చనున్నారు. అదే విధంగా మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎంపి అహ్మద్ హాజరు కానున్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఈ యూనిట్‌ను దాదాపు 3.7 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసింది. దాదాపు 750 కోట్ల పెట్టుబడుల వ్యయం చేస్తోన్నట్లు ఇది వరకు ఆ సంస్థ పేర్కొంది. సంవత్సరానికి 10 టన్నుల బంగారు ఆభరణాలు, 1.5 లక్షల క్యారెట్ల వజ్రాల ఆభరణాలు, 180 టన్నుల సామర్థ్యంతో అత్యాధునిక బంగారు శుద్ధీకరణ చేయాలని నిర్దేశించుకుంది. మలబార్ గోల్డ్‌కు 13 దేశాల్లో 370 పైగా షోరూంలున్నాయి. తెలంగాణలో ఈ ఏడాది జనవరి నాటికి 23 స్టోర్లతో 1000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. తెలంగాణతో పాటు భారత్‌లో 9 యూనిట్లు కలిగి ఉంది. కతర్, దుబారు, షార్జా, బహ్రెయిన్‌లో 5 యూనిట్లున్నాయి.

## రీ కేవైసీకి యూనియన్ బ్యాంక్ మెగా క్యాంపెయిన్

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మార్గదర్శకాల ప్రకారం అధిక రిస్కు కలిగిన ఖాతాదారులు రెండేండ్లకోసారి నో యువర్ కస్టమర్ (కేవైసీ) డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. ప్రతి ఖాతాను కస్టమర్ వృత్తి ఆధారంగా తక్కువ, మధ్యమ, అధిక రిస్క్‌గా వర్గీకరించాల్సి ఉంటుందని తెలిపింది. తక్కువ రిస్క్ కలిగిన ఖాతాదారులు 10 సంవత్సరాలకు ఒకసారి, మధ్యమ రిస్క్ కస్టమర్లు 8 సంవత్సరాలకు, అధిక రిస్క్ కస్టమర్లు 2 సంవత్సరాలకు ఒకసారి కెవైసిని సమర్పించాల్సి ఉంటుందని వెల్లడించింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, రీ కెవైసి పోర్టల్, కార్పొరేట్ వెబ్‌సైట్‌లో కెవైసిని అప్‌డేట్ చేసుకోవాలని తెలిపింది. లేదా వాట్సాప్ బ్యాంకింగ్ 9666606060కు హై అని పంపడం ద్వారా డాక్యుమెంటేషన్ సమర్పించవచ్చని పేర్కొంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రదేశాలు, శాఖలలో కస్టమర్లు రీ-కేవైసీ నవీకరించడానికి ఒక మెగా క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేవైసీ నవీకరణ కోసం సమీప శాఖను సందర్శించాలని లేదా బిజినెస్ కరస్పాండెంట్స్‌ను సంప్రదించాలని సూచించింది.

# ఈ టైమ్‌లో బ్యాంకు లోన్ తీసుకుంటే పండగే..



పండుగలు వచ్చినప్పుడల్లా బ్యాంకులు వ్యక్తిగత రుణాలపై కొత్త ఆఫర్లు ఇస్తుంటాయి. దీపావళి, న్యూ ఇయర్ వంటి సమయాల్లో 'ప్రాసెసింగ్ ఫీజు లేదు' అంటూ ఆకర్షణీయమైన ప్రకటనలు చూస్తుంటాం. అయితే, బ్యాంకులు ఇలా ఊదరగొట్టడం వెనుక పెద్ద ప్లానే ఉంటుంది. భారతదేశంలో వ్యక్తిగత రుణ ఆఫర్లు ఎప్పుడూ ఒకేలా ఉండవు. తరచుగా ఇవి మారుతాయి. షేర్లు కొనడం, అమెజాన్ లో షాపింగ్ చేసినట్లే, సరైన సమయంలో రుణం కోసం దరఖాస్తు చేస్తే చాలా డబ్బు ఆదా చేసుకోవచ్చు. పండుగల సందడి రుణ వడ్డీ రేట్లను ఎలా ప్రభావితం చేస్తుంది. వ్యక్తిగత రుణ ఆఫర్లు సీజన్‌ను బట్టి మారుతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ త్రైమాసిక లక్ష్యాలను చేరుకోవడానికి, పండుగల అమ్మకాలను పెంచడానికి ప్రయత్నిస్తాయి. అందుకే అక్టోబర్‌లో కనిపించే లోన్ ఆఫర్ మార్చి వచ్చేసరికి మారిపోతుంటుంది. దీపావళి, దసరా, క్రిస్మస్, న్యూ ఇయర్ వంటి పండుగల సమయంలో బ్యాంకులు ప్రత్యేక ఆఫర్లు ఇస్తాయి. వడ్డీ రేట్లు తగ్గించడం, ప్రాసెసింగ్ ఫీజులు లేకుండా చేయడం, త్వరగా లోన్ ఇవ్వడం, క్యాష్‌బ్యాక్ లేదా గిఫ్ట్ వోచర్లు ఇవ్వడం, తిరిగి చెల్లింపులో వెసులుబాట్లు కల్పించడం జరుగుతుంది. పెళ్లిళ్ల సీజన్ (జనవరి-మార్చి): పెళ్లిళ్లకు చాలా ఖర్చు అవుతుంది కాబట్టి, ఈ సమయంలో వ్యక్తిగత రుణాలకు డిమాండ్ పెరుగుతుంది. బ్యాంకులు తమ కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు, ఎక్కువ మొత్తం లోన్లు, త్వరగా డబ్బు అందించడం వంటివి చేస్తాయి. ఆర్థిక సంవత్సరం చివరిలో (జనవరి-మార్చి): ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో బ్యాంకులు తమ లక్ష్యాలను పూర్తి చేయడానికి దూకుడుగా ఉంటాయి. ఈ సమయంలో అవి మరింత సరళంగా వ్యవహరిస్తాయి. ఫీజులు మాఫీ చేయడం లేదా అదనపు ప్రయోజనాలు ఇవ్వడం జరుగుతుంది. ఇవి కాకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేట్లను తగ్గించినప్పుడు లేదా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడినప్పుడు కూడా రుణ వడ్డీ రేట్లు తగ్గుతాయి. డిజిటల్ లెండర్స్ (ఆన్‌లైన్ లోన్ ఇచ్చే సంస్థలు) పోటీ కూడా బ్యాంకులపై ఒత్తిడి పెంచి, మెరుగైన ఆఫర్లు ఇచ్చేలా చేస్తుంది. పండుగ ఆఫర్లు ఉన్నప్పటికీ, వ్యక్తిగత రుణం మంజూరు చేసేటప్పుడు, దాని ధరను నిర్ణయించేటప్పుడు బ్యాంకులు కొన్ని ముఖ్యమైన విషయాలను పరిగణనలోకి తీసుకుంటాయి. పండుగ ఆఫర్ ఉందనో, ఆర్థిక సంవత్సరం చివరి భాగమనో కనిపించిన వెంటనే ఏ లోన్‌నైనా తీసుకోవద్దు. తెలివిగా వ్యవహరించండి. పరిశోధన చేయండి: వివిధ బ్యాంకుల వడ్డీ రేట్లు, ఫీజులు, నిబంధనలను పోల్చండి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫార మ్‌లను ఉపయోగించి నిజ-సమయ ఆఫర్లను చూడండి. ఆఫర్లు ఆకర్షణీయంగా ఉన్నా, వాటికి కఠినమైన క్రెడిట్ స్కోర్ షరతులు ఉండవచ్చు. అర్హత ప్రమాణాలను ఎప్పుడూ చదవండి. తక్కువ వడ్డీ రేటు మొదటి కొన్ని నెలలకు మాత్రమే వర్తించవచ్చు, లేదా పెద్ద మొత్తంలో రుణాలకే ఉండవచ్చు. దాచిన ఛార్జీలు, ఆఫర్ తర్వాత రేట్లు వంటివి గమనించండి. మీకు తొందర లేకపోతే, పండుగల సీజన్ లేదా ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో వచ్చే ఆఫర్‌ల కోసం వేచి ఉండండి. కొద్ది రోజులు ఆగితే వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు.

# రోజు రోజుకు పెరుగుతున్న బంగారం ధరలు



నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,650 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,890 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,170 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. బంగారం కొనాలనుకునే వారికి వరుస షాక్‌లు తగులుతున్నాయి. గత వారం రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదు. వారం క్రితం స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 93 వేల దగ్గర ట్రేడ్ అయింది. వారం రోజుల్లోనే ఊహించని విధంగా .. 98 వేలకు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో కొనసాగుతున్న పరిస్థితులు చూస్తుంటే బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. బంగారం కొనాలనుకునే వారు ముందుగానే జాగ్రత్త పడాలని, ధరలు తగ్గినపుడు కొని పెట్టుకోవటం ఉత్తమమని ట్రేడ్ నిపుణులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,650 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,890 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,170 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,900 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,660 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,180 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. మొన్నటి వరకు బంగారం ధరలు తగ్గినా వెండి ధరలు మాత్రం పెరుగుతూ పోయాయి. కానీ, ఈ రోజు వెండి ధరలు తగ్గాయి. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 12000 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,20,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు తగ్గింది. 100 గ్రాముల వెండి ధర నేడు 11990 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,19,900 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## నిప్పులు చెరిగిన ఆకాశ్‌దీప్, సిరాజ్..

# పీకల్లోతు కష్టాల్లో ఇంగ్లండ్

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డు డబుల్ సెంచరీ (387 బంతుల్లో 269బీ 30 ఫోర్లు, 3 సిక్సర్లు) చేసి భారత్‌కు భారీ స్కోర్ అందించాడు. భారత ఇన్నింగ్స్‌లో గిల్‌తో పాటు యశస్వి జైస్వాల్ (87), రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) రాణించారు. గిల్.. జడేజాతో ఆరో వికెట్‌కు 203 పరుగులు , వాషింగ్టన్ సుందర్‌తో (42) ఏడో వికెట్‌కు 144 పరుగులు జోడించాడు. మిగతా భారత ఆటగాళ్లలో కేఎల్ రాహుల్ 2, కరుణ్ నాయర్ 31, రిషబ్ పంత్ 25, నితీశ్ కుమార్ రెడ్డి 1, ఆకాశ్‌దీప్ 6, సిరాజ్ 8, ప్రసిద్ధ్ కృష్ణ 5 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ 3, క్రిస్ వోక్స్, జోష్ టంగ్ తలో 2, బ్రైడన్ కార్స్, బెన్ స్టోక్స్, జో రూట్ చెరో వికెట్ పడగొట్టారు.

**వరుస షాక్‌లు**

అనంతరం బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఆదిలోనే భారీ షాక్ తగిలింది. బుమ్రా స్థానంలో ఈ మ్యాచ్ ఆడుతున్న ఆకాశ్‌దీప్ నిప్పులు చెరిగాడు. వరుస బంతుల్లో తొలి టెస్ట్‌లో సెంచరీలు చేసిన బెన్ డకెట్, ఓలీ పోప్‌లను డకౌట్ చేశాడు. దీంతో ఇంగ్లండ్ 13 పరుగలకే 2 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.



13 పరుగుల వద్ద వరుస బంతుల్లో ఇన్ ఫామ్ బ్యాటర్లు డకెట్, పోప్ వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. 25 పరుగుల వద్ద జాక్ క్రాలే (19) ఔటయ్యాడు. సిరాజ్ బౌలింగ్‌లో కరుణ్ నాయర్ క్యాచ్ పట్టడంతో క్రాలే పెవిలియన్‌కు చేరాడు. 10 ఓవర్ల తర్వాత ఇంగ్లండ్ స్కోర్ 33/3గా ఉంది. రూట్ (5), బ్రూక్ (5) క్రీజ్‌లో ఉన్నారు.

## గిల్ రికార్డు డబుల్ సెంచరీ.. టీమిండియా భారీ స్కోర్

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియా భారీ స్కోర్ చేసింది. రెండో రోజు టీ విరామం తర్వాత భారత తొలి ఇన్నింగ్స్ 587 పరుగుల వద్ద ముగిసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డు డబుల్ సెంచరీ (387 బంతుల్లో 269బీ 30 ఫోర్లు, 3 సిక్సర్లు) చేసి భారత్‌కు ఈ స్థాయి స్కోర్ అందించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసింది. తొలి రోజు 5 వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసిన భారత్.. ఇవాళ (రెండో రోజు) మరో 264 పరుగులు జోడించి మిగతా 5 వికెట్లు కోల్పోయింది. తొలి రోజే సెంచరీ పూర్తి చేసిన గిల్.. ఇవాళ డబుల్ సెంచరీ సాధించాడు. భారత ఇన్నింగ్స్‌లో గిల్‌తో పాటు యశస్వి జైస్వాల్ (87), రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) రాణించారు. గిల్.. జడేజాతో ఆరో వికెట్‌కు 203 పరుగులు , వాషింగ్టన్ సుందర్‌తో (42) ఏడో వికెట్‌కు 144 పరుగులు జోడించాడు. మిగతా భారత ఆటగాళ్లలో కేఎల్ రాహుల్ 2, కరుణ్ నాయర్ 31, రిషబ్ పంత్ 25, నితీశ్ కుమార్ రెడ్డి 1, ఆకాశ్‌దీప్ 6, సిరాజ్ 8, ప్రసిద్ధ్ కృష్ణ 5



(నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ 3, క్రిస్ వోక్స్, జోష్ టంగ్ తలో 2, బ్రైడన్ కార్స్, బెన్ స్టోక్స్, జో రూట్ చెరో వికెట్ పడగొట్టారు. కాగా, ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత్ ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. లీడ్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో పరాజయంపాలైంది. చివరి రోజు వరకు ఉత్కంఠగా సాగిన ఆ మ్యాచ్‌లో భారత్ 371 పరుగుల భారీ లక్ష్యాన్ని కూడా కాపాడుకోలేకపోయింది.

# స్పోర్ట్స్

## తుది జట్టు ఎంపికలో మాకెలాంటి సందేహం లేదు: గిల్‌కు యశస్వి మద్దతు




ఇంటర్నెట్ డెస్క్: ఇంగ్లాండ్‌తో రెండో టెస్టుకు ఎంపిక చేసిన భారత తుది జట్టుపై మాజీల నుంచి విమర్శలు వచ్చాయి. సీనియర్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వడం, స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను కాదని వాషింగ్టన్ సుందర్‌ను తీసుకోవడం, సాయి సుదర్శన్‌ను పక్కన పెట్టడం.. ఇందులో కీలక అంశాలు. టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ తీసుకుంటున్న నిర్ణయాలు అయోమయానికి గురిచేసేలా ఉన్నాయనేది వారి వాదన. అయితే, ఈ విషయంలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (%వాస్త్రబఎమ్ఖఅ +అశ్రీశ్రీ%)కు యశస్వి జైస్వాల్ మద్దతుగా నిలిచాడు. తుది జట్టు ఎంపికలో తమకు ఎలాంటి కన్‌ఫ్యూజన్ లేదని స్పష్టంచేశాడు. కెప్టెన్‌గా ఉంటూ గిల్ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శిస్తున్నాడని యశస్వి తెలిపాడు. "గిల్‌తో కలిసి బ్యాటింగ్ చేయడం బాగుంది. ఇంగ్లాండ్‌పై వరుసగా రెండో శతకం బాదాడు. జట్టు కోసం ఏం చేయాలి? ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే దానిపై స్పష్టతతో ఉంటాడు. అతడిలో కనిపిస్తోన్న ఆత్మవిశ్వాసమే దానికి ప్రత్యక్ష సాక్ష్యం. ఉత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు మేమెప్పుడూ ప్రయత్నిస్తాం. తుది జట్టు విషయంలో ఎలాంటి అయోమయానికి గురయ్యే పరిస్థితే లేదు. ఆ విషయంలో ఎలాంటి సందేహం లేదు. ఎడ్జ్‌బాస్టన్‌లోనూ నా బ్యాటింగ్‌ను ఆస్వాదించా. ఒక్కో స్పెల్, ఒక్కో సెషన్‌ను బేరీజు వేసుకుంటూ ఆడేందుకు ప్రయత్నిస్తా. ఎక్కడైతే పరుగులు రాబట్టే అవకాశం ఉందని నాకు అనిపిస్తే ఆ ఛాన్స్‌ను అస్సలు వదులుకోను. కొత్త బంతితో ప్రత్యర్థి బౌలర్లు చాలా బాగా బౌలింగ్ చేశారు. ఆ సమయంలో ఎటాకింగ్ చేయడం చాలా కష్టం. ఎప్పుడైతే స్వింగ్ ఆగిందో అప్పుడు షాట్లు కొట్టేందుకు వెళ్లా" అని జైస్వాల్ వెల్లడించాడు.

**చేజారినందుకు బాధగానే ఉంది.. కానీ**

"మూడంకెల స్కోరు చేయలేకపోయినందుకు బాధగానే ఉంది. ఆటను ఆస్వాదించాలని కోరుకుంటా. అంతేకానీ, మైలురాళ్ల గురించి పెద్దగా పట్టించుకోను. పొరపాట్ల నుంచి నేర్చుకుంటూ ఆటను ఎంజాయ్ చేస్తా. ఇంగ్లాండ్ బౌలర్లు పుల్‌షాట్లు కొట్టేందుకు నన్ను ఎక్కువగా ఊరిస్తారు. వాటిని ఎలా ఆడాలనేది నాకంటూ ఓ ప్రణాళిక ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఆ సమయంలో ఏది మంచిదో దానిని అనుసరిస్తా. తొలి రోజు మేం మంచి స్కోరే చేయగలిగాం. రెండో రోజు కూడా ఇంకొన్ని పరుగులు చేయగలిగితే పట్టు సాధించేందుకు మాకే ఎక్కువ అవకాశం" అని జైస్వాల్ వెల్లడించాడు. రెండో టెస్టులో యశస్వి 87 పరుగులు చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో అత్యధిక పరుగులు చేసిన (87) ఓపెనర్‌గా మాత్రం యశస్వి నిలవడం గమనార్హం. అయితే, మరో పది పరుగులు కొట్టి ఉంటే.. అత్యంత వేగంగా 2000 పరుగుల మార్క్‌ను అందుకొన్న భారత బ్యాటర్‌గా నిలిచేవాడు. యశస్వి 39 ఇన్నింగ్స్‌ల్లో 1990 పరుగులు చేశాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 10 రన్స్ చేసినా చాలు.. రాహుల్ ద్రవిడ్ (40 ఇన్నింగ్స్‌లు), వీరేంద్ర సెహ్వాగ్ (40)తో కలిసి అగ్రస్థానంలో కొనసాగుతాడు.

### ఇది గమనించారా..

## పవన్ హరిహర వీరమల్లు ట్రైలర్‌లో మోదీ డైలాగ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎన్నో రోజులుగా హరిహర వీరమల్లు సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్లుగా కొనసాగుతున్న ఈ మూవీ షూటింగ్ ఎట్టకేలకి పూర్తైంది. అయితే పలుమార్లు వాయిదా పడిన ఈ మూవీ ఎట్టకేలకు జూలై 24న విడుదల కానుంది. క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కొంత భాగం షూటింగ్ పూర్తయ్యాక ఈ చిత్రం నుంచి క్రిష్ తప్పుకున్నారు. ఏఎం రత్నం, దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ కళ్యాణ్ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం ఇదే కావడం విశేషం. కొద్ది సేపటి క్రితం మూవీ ట్రైలర్ విడుదల చేయగా, ఇది ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా పెంచింది. 2 నిమిషాల 57 సెకన్ల నిడివితో ట్రైలర్ రిలీజ్ అయింది. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం.. ఈ దేశ శ్రమ బాద్షా పాదాల కింద నలిగిపోతున్న సమయం.. ఒక వీరుడి కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం అంటూ వాయిస్ ఓవర్ తో ట్రైలర్ మొదలవుతుంది. ఆ తర్వాత ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ ఎలాంటి అరాచకాలు చేస్తారో చూపిస్తారు. ఈ భూమ్మీద ఉన్నది ఒక్కటే కోహినూర్.. దాన్ని కొట్టి తీసుకురావడానికి తిరుగులేని రామబాణం కావాలి అని తనికెళ్ళ భరణి డైలాగ్ చెప్పినప్పుడు గుర్రాన్ని ఛేజ్ చేస్తూ పవన్ పవర్ ఫుల్ ఎంట్రీ ఇవ్వడం ఫ్యాన్స్‌కి గూస్ బంప్స్ తెప్పించింది. ఇప్పటి వరకు మేకల్ని తినే పులుల్ని చూసి ఉంటారు.. ఇప్పుడు పులుల్ని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ పవన్ చెప్పే డైలాగ్ ట్రైలర్ లో హైలైట్. చివర్లో బాబీ డియోల్ ఆంధీ వచ్చేసింది అని పవన్ ని తుఫాన్ తో పోల్చడం మరో హైలైట్. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ..పవన్ నహీ.. ఆంధీ హై అని మాట్లాడిన విషయం తెలిసిందే. ఇప్పుడు మోదీ చెప్పిన డైలాగ్ పవన్ సినిమాలో వినిపించడంతో ఈ డైలాగ్‌ని తెగ వైరల్ చేస్తున్నారు.

## ఓర చూపులతో పిచ్చెక్కిస్తున్న శ్రీలీల



## సుహాస్ రామా... భలే ఛాన్సు భామా



జూలై 11 విడుదల కావాల్సిన అనుష్క ఘాటీ మళ్ళీ వాయిదా పడటం దాదాపు ఫిక్స్. ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు బ్యాలన్స్ ఉండటం వల్లే రేసు నుంచి తప్పుకున్నట్టు ఫ్రెష్ అప్డేట్. అందుకే ప్రమోషన్లు చేయకుండా సైలెంట్ గా ఉన్న యువి క్రియేషన్స్ మొత్తం వర్క్ అయ్యాక కొత్త డేట్ మీద నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇదిలా ఉండగా ఘాటీ వాయిదా సుహాస్ కు చాలా పెద్ద ప్లస్ కానుంది. ఎందుకంటే తన కొత్త సినిమా ఓ భామ అయ్యో రామా జూలై 11నే వస్తోంది. ప్రమోషన్లు చేస్తున్నారు, ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. మొన్న మహా న్యూస్ ఛానల్ మీద దాడి జరిగినప్పుడు సుహాస్ అక్కడే ఉన్నాడు. చాలా పోటీగా మారుతుందనుకున్న ఘాటీ తప్పుకోవడంతో ఓ భామ అయ్యో రామా మీద ఆడియన్స్ అటెన్షన్ వెళ్ళిపోతుంది. అసలే సోలోగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న సుహాస్ ఆశలన్నీ దీని మీద ఉన్నాయి. రైటర్ పద్మభూషణ్ తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దొరకలేదు. ఎప్పుడో ఒప్పుకుని చేసిన గొర్రె పురాణం, శ్రీ రంగనీతులు లాంటివి దారుణంగా ఫ్లాప్ కాగా అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు కొంత పర్వాలేదనిపించుకుంది. దిల్ రాజు నిర్మించిన జనక అయితే గనక మీద నమ్మకంతో సుహాస్ ఓవర్సీస్ హక్కులు కొంటే అదేమో ఇంకో సూపర్ ఫ్లాప్ చేతిలో పెట్టి కష్టం, నష్టం రెండూ మిగిల్చింది. ఆర్టిస్టుగా ఎంత బిజీగా ఉన్నా సుహాస్ సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఓ భామ అయ్యో రామా కంటెంట్ చూస్తుంటే మంచి ఎంటర్ టైన్మెంట్ ఉన్నట్టే అనిపిస్తోంది. కాకపోతే బజ్ లేని ఇలాంటి టైంలో వసూళ్లు రావాలంటే పాజిటివ్ టాక్ చాలా కీలకం. అందులోనూ బాక్సాఫీస్ కొంచెం అప్ అండ్ డౌన్ లో ఉంది. కుబేర హిట్టయినా కన్నప్ప ఆశించిన స్థాయిలో దూసుకెళ్లడం లేదు.తమ్ముడు ఫలితం ఎల్లుండి వస్తుంది. ఈ నేపథ్యంలో ఓ భామ అయ్యో రామా కనక క్లిక్ అయితే థియేటర్ ఆడియన్స్ వస్తారు.సుహాస్, కీర్తి సురేష్ జంటగా నటించిన ఉప్పు కప్పురంబు జూలై 4 నేరుగా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కాబోతోంది.



## ఆ తేడా పట్టించుకోను.. 'తమ్ముడు'తో నా డ్రీమ్ నెరవేరింది

ఇంటర్నెట్ డెస్క్: 'చూసీ చూడంగానే' తెలుగు ప్రేక్షకులకు నచ్చేసింది. 'మిడిల్‌క్లాస్ మెలొడీస్'లో సంధ్యగా, 'స్వాతిముత్యం'లో భాగ్యలక్ష్మిగా సాఫ్ట్‌గా కనిపించి.. ఇప్పుడు చిత్రగా యాక్షన్ చూపించేందుకు సిద్ధమైంది. ఆ నటి ఎవరో కాదు వర్ష బొల్లమ్మ 'తమ్ముడు'లో పవర్‌ఫుల్ పాత్ర పోషించిన ఆమె ఆ మూవీ విశేషాలను మీడియాతో పంచుకుంది. నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు తెరకెక్కించిన చిత్రమిది. సప్తమీ గౌడ, లయ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కానుంది. వర్ష చెప్పిన సంగతులివీ.. "శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ఇంతకుముందు 'జాను' సినిమాలో నటించా. లుక్ టెస్ట్ చేసి 'తమ్ముడు'లో ఎంపిక చేశారు. శ్రీరామ్ వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుందని, ఇబ్బంది అయితే చెప్పమని అన్నారు. దాన్ని సవాలుగా తీసుకుని చేస్తానని చెప్పా. అలా చిత్ర పాత్రలో నటించే అవకాశం వచ్చింది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసే క్యారెక్టర్ చిత్రది. నేను నిజ జీవితంలో అందుకు పూర్తి భిన్నం" "హీరో క్యారెక్టర్ జైకి, చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. ఈ రెండు పాత్రల మధ్య అనుబంధం అందరినీ ఆకట్టుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది. 'బిగిల్' తర్వాత శారీరకంగా ఎక్కువ కష్టపడిన సినిమా ఇదే. తమ్ముడు' టైటిల్ ఈ కథకు సరిపోతుంది. పవన్ కల్యాణ్ సూపర్ హిట్ మూవీ టైటిల్‌తో మా సినిమా తెరకెక్కడం ఆనందంగా ఉంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన లయ ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకం. సెట్స్‌లో ఆమె మాతో ఎన్నో విషయాలు పంచుకునేవారు" "సహజత్వం కోసం మారేడుమిల్లి అడవిలో చిత్రీకరణ చేశాం. పాత్రను బట్టి లయ చెప్పులు లేకుండా నటించారు. దీంతో రోజూ గాయాలయ్యేవి. అయినా ఆమె ఉత్సాహంగా షూటింగ్‌లో పాల్గొనేవారు. నితిన్ చాలా సరదాగా ఉంటారు. జోక్స్‌తో ఆయన్ను నేను విసిగించేదానిని" "హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ అనే తేడాను నేను పట్టించుకోను. 'వర్ష బాగా పెర్ఫామ్ చేసింది' అనే పేరు తెచ్చుకుంటే చాలు. ఈ విషయంలో నిత్యా మేనన్ స్ఫూర్తి. ప్రస్తుతం 'కానిస్టేబుల్ కనకం' వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నా. మరో సిరీస్ టైటిల్ ఖరారు కాలేదు. రెండు సినిమాల వివరాలు త్వరలో చెబుతా. సైకో కిల్లర్ క్యారెక్టర్ ప్లే చేయాలన్నది నా డ్రీమ్" అని చెప్పారు.



## హీరోలు కలవకుండా వార్ 2 ప్రమోషన్లు

అదేంటి అంత పెద్ద ప్యాన్ ఇండియా మల్టీస్టారర్ ప్రమోషన్లలో హీరోలు కలవకపోవడం ఏమిటని అనుకుంటున్నారా. అసలు మెలిక ఇక్కడే ఉంది. ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న వార్ 2 కోసం యష్ రాజ్ ఫిలింస్ ఒక వెరైటీ స్ట్రాటజీ వేస్తోంది. అదేంటంటే పాతిక రోజుల పాటు జరిగే ప్రమోషన్లు, ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో ఎక్కడా జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి పాల్గొనరట. ఏదైనా, ఎక్కడైనా సరే విడివిడిగానే కనిపిస్తారు. ఎంత పెద్ద మీడియా అడిగినా సరే సపరేట్ గా వస్తారు తప్పించి చేతుల్లో చేతులు వేసుకుని మాత్రం కాదు. నిర్మాత ఆదిత్య చోప్రా సెంటిమెంట్ ప్లస్ పద్ధతి ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారట. గతంలో వార్ టైంలో కూడా హృతిక్, టైగర్ ష్రోఫ్ లకు సైతం ఇదే ఫాలో అయ్యారు. సక్సెస్ మీట్ నుంచి ఇద్దరినీ కలిపారు. ఇక వార్ 2 విషయానికి వస్తే మొదటిసారి ఒక క్రేజీ కాంబినేషన్ తెరకెక్కింది కాబట్టి దాన్ని పదే పదే టీవీలు, యూట్యూబ్ లో చూపిస్తూ ఉంటే బిగ్ స్క్రీన్ మీద చూసేనాటికి థ్రిల్ తగ్గిపోతుందని యష్ అధినేత ఆలోచనట. ఒకేసారి థియేటర్ కు వచ్చాక వాళ్ళ కలయికను చూసినప్పుడు కలిగే కిక్కుని ముందుగానే చంపకూడదనే ఉద్దేశంతో ఇలా ప్లాన్ చేశారన్న మాట. ఒకరకంగా చెప్పాలంటే రాజమౌళికి రివర్స్ ప్లాన్. ఆర్ఆర్ఆర్ కోసం ఆయన ఇద్దరు హీరోలను దేశమంతా తిప్పడం చూశాం. కూలీ నుంచి చాలా పెద్ద కాంపిటీషన్ ఎదురుకుంటున్న వార్ 2 తెలుగు రాష్ట్రాల హక్కులను సితార ఎంటర్ టైన్మెంట్స్ సొంతం చేసుకోవడంతో ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. దేవర తరహాలో థియేటర్లు బాగా దక్కుతాయని వాళ్ళ నమ్మకం. ఏపీ తెలంగాణ కలిపి సుమారు 80 కోట్లకు డీల్ జరిగిందనే టాక్ ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.